VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705161

సంపుటి 27 సంచిక 75 | విజయవాడ 17—7—1977 ఆదివారం | 8 పేజీలు 35 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9_20	9_80
మూడు నెలలు	27_60	29_40
ఆరు నెలలు	55_20	58_80
సంవత్సరం	110_40	117_60

ఈ క్రింద అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పత్రికనంపుతాము.

బెంగాల్ ల్యాంపును మీ గృహమంతటను ప్రకాశవంతంచేయును
బెంగాల్ భారత దేశమందు ల్యాంపు ఫ్లూరసెంట్ ట్యూబులు
కె.ఎస్.ఎ. కార్పొరేషన్. విజయవాడ -10
జి.ఎ.పరశురామ్ & కో లకడీకాపూల్, హైదరాబాద్ - 4. A.P

రాజధానిలో 10 వేలమంది గీత కార్మికుల ప్రదర్శన

మద్యపాన నిషేధాన్ని అమలుపరచరాదనికోరుతూ గవర్నర్‌కు మెమొరాండం సమర్పణ

కుండపోతగా వర్షం కురుస్తున్నా అత్యంత క్రమశిక్షణతో సాగిన ఊరేగింపు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 16

మా జీవనాధారాన్ని నరికివేయవద్దు అని నినాదాలిస్తూ నేడు ఇంటర్‌నగరాల నుంచి సుమారు 10 వేల మంది గీత కార్మికులు ప్రదర్శన చేశారు.

దేశంలో గల మూడు కోట్ల మంది గీత కార్మికులు. వారి కుటుంబాల వినాశనానికి దారితీసే మద్యపాన నిషేధాన్ని అమలుపరచరాదని కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్‌కి విజ్ఞప్తిచేస్తూ ఈరోజు ప్రదర్శన జరిగింది.

కుండపోతగా వర్షం పడుతున్నప్పటికి సైదాబాద్ చౌరస్తా నుండి బయలుదేరిన కార్మికులు రాజ్‌భవన్‌కు చేరుకుని గవర్నర్ శ్రీమతి శారదా ముఖర్జీకి మెమొరాండం సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘం అధ్యక్షులు శ్రీ బి. ధర్మవిక్షం, శ్రీ కె రాజా గౌడ్, శ్రీ నారాయణ్ రెడ్డి, శ్రీ వి చిన్నారావు, శ్రీ వి సుబ్బారావు, శ్రీ కేకూ ఉపధ్యక్ష గౌడ్‌లతో కూడిన ప్రతినిధివర్గం రాజ్‌భవన్‌లో గవర్నరుకు కలుసుకుని రాష్ట్రంలోని 50 లక్షల మంది గీత కార్మికుల తరపున మెమొరాండం సమర్పించారు.

గీత కార్మికుల అభిప్రాయాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియచేస్తానని శ్రీమతి శారద ముఖర్జీ ప్రతినిధివర్గానికి హామీయిచ్చారు.

వివిధ గ్రామాలనుండివచ్చిన గీతకార్మికులు వందలమీద బట్టలేకపోయినా వర్షాన్ని లెక్కచేయకుండ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఆరు కిలోమీటర్ల దూరం నడిచి రాజ్‌భవన్‌కు వారు చేరుకునేసరికి ముద్దగా తడిసిపోయారు. రాజ్‌భవన్‌కు చేరేందుకు గంటన్నరపట్టింది.

రాష్ట్ర రాజధానిలో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్ర సదస్సు ముగింపుగా జరిగిన యీ ప్రదర్శనను ఆంధ్రప్రదేశ్ గీత పని వారల సంఘం నిర్వహించింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుండి వచ్చిన సదస్సులో పాల్గొన్న 2 వేలమంది ప్రతినిధులు కూడా తమ తమ బ్యానర్లతో ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొనేందుకు ఉదయం నుండి వేలాది గీత కార్మికులు రాజధాని చేరుకోవటం ప్రారంభించారు. కొంతమంది లారీలపై రాగా మరికొంత మంది దూర ప్రాంతాలనుండి నడచుకుంటూ వచ్చారు.

మెమొరాండం

గవర్నర్‌కు సమర్పించిన మెమొరాండంలో యీ క్రింది వివరాలను పేర్కొనటం జరిగింది:

దేశంలో దాదాపు 3 కోట్ల మంది గీత కార్మికులున్నారు. వీరిలో 50 లక్షల మంది ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే వున్నారు. మా ప్రధాన జీవనాధారం కల్లుగీత మాత్రమే. ప్రభుత్వానికి ప్రతి ఏటా కోట్లాది రూపాయలు లభిస్తున్నాయి. మద్యపాన నిషేధాన్ని తిరిగి దింపాలనే అభిప్రాయాన్ని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రకటించారు. మద్యపాన నిషేధానికి తాను కట్టుబడి వున్నానని, దాన్ని ప్రవేశపెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తానని అఖిలభారత మద్యపాన నిషేధమండలి సమావేశంలో వచనంగిస్తూ తెలియచేశారు. పూర్తి మద్యపాన నిషేధంలేకుండా ప్రజలు ప్రత్యేకించి బలహీన తరగతుల సామాజిక ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదని ఆయన అన్నారు.

అయితే గీత కార్మికులున్నంతకాలే ఒక జీవనాధారం కల్లుగీయటం మాత్రమే. మన దేశంలో దాదాపు 10 కోట్ల ఆటి ఈత తదితర చెట్లున్నాయి. మన దేశానికి యీ చెట్లు ప్రధాన సంపద. ఈ చెట్ల ఆకులు, దూలాలు ఆధారంగా అనేక అమలపరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయి. ఆటిబెల్లం, వల్లటి పానీయాలు తయారుచేస్తున్నారు.

ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు పరిచితే పైన పేర్కొన్న అమలు పరిశ్రమలు దెబ్బతినటమేగాక, విదేశీ మారక ద్రవ్యం తరిగిపోతుంది కూడా. అంతేగాక 50 లక్షల మంది గీత కార్మికులు నిరుద్యోగులవుతారు.

ఈ మద్యపాన నిషేధవిధానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రారంభ రోజులలో అమలు పరచగా అది ఘోరంగా విఫలమవటమే గాక దుర్వ్యతిరేక మద్యపానం అలవాటు పెరిగింది దానితో పాటు నేరాలు, అవినీతి కూడ పెరిగాయి. మరోవైపున అక్షలాది మంది గీతకార్మికులు నిరుద్యోగం పాలయ్యారు. తిరిగి యిస్తారు కూడా కేంద్ర ప్రభుత్వం మద్య నిషేధ విధానం అమలుపరచరాదనే ధోరణిలో ఆలోచిస్తున్నది. పూర్తి మద్యపాన నిషేధ విధానం అమలుపరిచేటట్లు ఒప్పించేందుకు గాను అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎక్సైజ్ శాఖ మంత్రుల సమావేశాన్ని యీ నెలాఖరులో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

మహారాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రికి సంబంధించినంతవరకు యీ మద్యపాన నిషేధానికి బాధ వ్యతిరేకం. మద్యపాన నిషేధం వుండదని. గీత కార్మికులను నిరుద్యోగం పాలుజేయటం జరగదని వారు యిప్పటికే ప్రకటించారు. ఇతర రాష్ట్రాలు కూడ యీ విధానాన్ని అమలు పరచాలనే అవసరత లేదు. అయితే ప్రధానమంత్రి మొండిగా వున్నారు. ఢిల్లీలో జరిగే సమావేశంలో ఆయనముఖ్యమంత్రులను ఒప్పించ చేయవచ్చును.

అందువల్ల అక్షలాది గీత కార్మికులను నిరుద్యోగం పాలజేసే, అమలుపరిశ్రమలను దెబ్బతీసే విధానాన్ని అమలు పరచరాదని కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాన మంత్రికి తెలియచేయాలని కోరుతున్నాం.

రాయనపాడువద్ద వాగన్ వర్క్‌షాపును సందర్శిస్తున్న రైల్వేమంత్రి శ్రీ మధుదండావతే

విజయాలపరిరక్షణకుజాతీయ ప్రతిజ్ఞా దినంగా ఆగస్టు 15

—భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి పిలుపు

న్యూఢిల్లీ, జులై 16

[illegible] చేసింది. బూర్జువా గుత్తాధిపతులకు వామపక్ష ప్రజాతంత్ర ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయటం అన్న సమస్య అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది.

మృతవీరుల కలలను నెరవేర్చే చేయటానికి గాను మన మాతృదేశం పురోగమన పంథాలో పయనించాలని, పటిష్టమైన సోషలిజం లక్ష్యాన్ని సాధించాలని శాంతియే వారందరికీ ఈ పవిత్రమైన వామపక్ష ప్రజాతంత్ర ప్రత్యామ్నాయాన్ని నిర్మించడం అత్యంత కీలకమైన అంశంగా ముందుకు వచ్చిందని తీర్మానంలో జాతీయ సమితి తెలిపింది.

[illegible] 15 వ 30 వ స్వాతంత్ర్య దినోత్సవాలు జాతీయ సమితి ఆమోదించిన తీర్మానాలపై మేలుకు విజ్ఞప్తి చేసింది.

[illegible]లో 30 సంవత్సరాల కాంగ్రెస్ ఆంతరమైన పనకపార్టీ అధికారంలోకి వచ్చి మానవ పరిస్థితి ఏర్పడిందని [illegible]లో జాతీయ సమితి ప్రజలకు గుర్తు

నర్సాపూర్‌సమీపాన నూనె అన్వేషణ త్వరలో ప్రారంభం

హైదరాబాద్, జులై 16

ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపూర్ సమీపంలో సముద్రతీర ప్రాంతంలో నూనె అన్వేషణను, త్రవ్వకాలు హైదరాబాద్ ప్లాట్‌ఫారం యితర నివిర్‌పద్ధతుల నిర్మాణంపూర్తికాగానే త్వరలో నూనెఖనిజవాయు కమిషన్ ప్రారంభిస్తుంది.

ఈ విషయాన్ని నిన్న యిక్కడ పత్రికా విలేకరికి రాష్ట్ర గవర్నరు, ఎక్సైజు శాఖ మంత్రి వి.శ్రీపురుషోత్తమరెడ్డి తెలియచేశారు.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్‌లో నిర్మించిన అత్యంత శక్తివంతమయిన రిగ్గును ఇక్కడకు తరలించడం జరుగుతూ వుందని తెలిపారు.

గోదావరి—కృష్ణ బేసిన్‌లో నూనె అన్వేషణకై త్రవ్వకంలో యిది మొదటి బావి కాగలదు. ఇక్కడ యెక్కువగా నూనె ఖనిజ వాయువులు లభ్యం కాగలవని బావించబడుతుంది.

తిరుపతి నుండి హైదరాబాద్‌కు నేరుగా ఎక్స్‌ప్రెస్: రైల్వే మంత్రి శ్రీ దండావతే వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, జులై 16

తిరుపతినుండి హైదరాబాద్‌కు నేరుగా ఎక్స్‌ప్రెస్‌ను నడపవలసిందిగా ఉత్తర్వులు జారీచేసినట్లు కేంద్ర రైల్వేశాఖ మంత్రి శ్రీ మధుదండావతే నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

తిరుపతి తూర్పు, గుంతకల్లు, రాయచూర్, వాడీల మీదగా నడిచే యీ ఎక్స్‌ప్రెస్‌ను రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌గా ఏర్పరుస్తారు. ఇది తిరుపతిలో సాయంత్రం 4 గంటలకు బయలుదేరి హైదరాబాద్‌కు ఉదయం 9 గంటలకు చేరుతుంది. ఇందులో వస్తువులను వుండదు. ఇది అక్టోబరు ఒకటవ తేదీ నుండి నడుస్తుంది. కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబరు ఒకటవ తేదీనుండి ప్రతి రోజూ నడపనున్నట్లు చెప్పారు.

అజ్మీర్, కాచిగూడల మధ్య వేగంగా నడిచే రైలును అక్టోబరు ఒకటవ తేదీనుండి నడపనున్నట్లు చెప్పారు.

గుడివాడ, భీమవరం హాల్టుల రద్దు

మద్రాసు, పొకారో రైలును అక్టోబరు ఒకటవ తేదీ నుండి మెయిన్ లైన్ పైన నడుస్తుందని, భీమవరం, గుడివాడ బ్రాంచ్ లైనులపైన నడవదని ప్రకటించారు.

ఈ సంతోషకర వార్తను ప్రకటించటం ఆనందంగా వున్నదన్నారు.

పరిశీలనలోవున్న ప్రధాన సమస్యలు

గుంతకల్లు డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వేలో చేర్చే సమస్య, హైదరాబాద్‌లో సర్వేను కమిషనను ఏర్పాటుచేసే సమస్య, రైల్వే పరిపాలన యంత్రాంగ పునర్వ్యవస్థీకరణ సమస్య పరిశీలనలో వున్నాయని మంత్రి చెప్పారు.

తాత్కాలిక ఉద్యోగులను కాస్త్రీకరించేస్తారా అని ప్రశ్నించగా దానిని పరిశీలించ గలమన్నారు.

గతసంవత్సరం మే, జూన్‌లతో పోల్చితే రైల్వేశాఖ సమర్థవంతంగా పనిచేస్తున్నదని, ఆదాయం పెరిగిందని అన్నారు.

వాగన్ వర్క్‌షాపు

శ్రీ దండావతే నేటి ఉదయం గుంటూరు వాగన్ వర్క్‌షాపును, ఎలక్ట్రిక్ లోకోషెడ్‌ను, నూతన రైల్వేస్టేషన్ భవన నిర్మాణాన్ని, యూట్ రిలే లాకింగ్ కాబిన్‌ను సందర్శించారు.

శ్రీ దండావతేతోపాటు రైల్వే బోర్డు సభ్యుడు శ్రీ కె. యన్. రాజన్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మానేజర్ శ్రీ టి. యం. థామస్ వున్నారు.

ప్రైవేట్‌రంగంలో మరికొన్ని సిమెంట్ ఫ్యాక్టరీల స్థాపనకు ప్రోత్సాహం

విజయవాడ పత్రికాగోష్ఠిలో కేంద్ర పారిశ్రామికమంత్రి శ్రీ పెర్నాండెజ్ వెల్లడి: గుత్త పెట్టుబడిదారుల ఆస్తుల పెరుగుదల అనివార్యమని వ్యాఖ్య

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జులై 16

గుత్త పెట్టుబడిదారుల ఆస్తుల పెరుగుదల తప్పనిసరియని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడిక్కడ అన్నారు.

శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేటి ఉదయం యిక్కడకు వచ్చారు. పత్రికా విలేకరుల గోష్ఠిలో పాల్గొన్నారు. పారిశ్రామిక విధానంపై వచ్చిన పెక్కు ప్రశ్నలకు జవాబిస్తూ తమ ప్రభుత్వం విధానాన్ని వివరించారు.

విడుదల నిర్మూలన, వినిమయ వస్తువుల ఉత్పత్తి ప్రాధాన్యతపై తమ పారిశ్రామిక విధానం రూపొందించబడుతుందన్నారు.

దేశంలో మరో పది యేళ్ళలో నిరుద్యోగ సంఖ్య 20 కోట్లకు చేరనున్నది. పెద్ద ఎత్తున అమలు పరిశ్రమలను గ్రామీణ ప్రాంతాలలో స్థాపించడమే యిందుకు పరిష్కారమార్గం. ఖాదీ, గ్రామోద్యోగసంస్థ ద్వారా మాత్రమే గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమలనుస్థాపించడానికి మార్గం వున్నదా అని అన్నారు.

ఆ సంస్థ అనర్థాలు పొలిస్తుందని ఒక పత్రికా విలేకరి ఆయన దృష్టికి తీసుకురాగా అందుకు మంత్రి అంగీకరించారు. కొన్నిలోపాలు వున్నప్పటికీ వాటిని సరిదిద్ది ఆ సంస్థద్వారా బృహత్తర కార్యక్రమాలను నిర్వహించవలసి వుంటుందన్నారు.

చేనేత కార్మికులు

గ్రామీణ ప్రాంతాలలో అక్షలాది చేనేత కార్మికులు యిచ్చిండులకు గురవటాన్ని, ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్నవారి ఆందోళనను పత్రికా విలేకరులు ఆయన దృష్టికి తీసుకవచ్చారు.

దేశంలో కోటిమంది చేనేత కార్మికులు ఉన్నారని, గ్రామీణ ప్రాంత అభివృద్ధికి వారి సమస్యలను పరిష్కరించాలని మంత్రి అన్నారు. అయితే జాతీయ శాఖ తనదికానందున తాను యింతకుమించి ఎక్కువ చెప్పలేనన్నారు.



అమలు పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రారంభించటం వలన భారీ పరిశ్రమల స్థాపన దెబ్బతినదా అని ప్రశ్నించగా యిచ్చిన సమాధానం

(మిగతా 7 వ పేజీలో)

వి. ఎం. కళాశాల అధ్యాపకుల సమస్యను తక్షణం పరిష్కరించాలి

ప్రజాస్వామ్యం వైఖరిని ఖండిస్తూ అఖిలపక్ష సభలో ప్రభుత్వానికి శ్రీ నల్లూరి అంజయ్య ప్రభృతుల విజ్ఞప్తి

[విశాలాంధ్ర విలేకరి]

ఒంగోలు, జులై 16

[illegible] వి. వి. ఎం. కళాశాల అధ్యాపకుల సమస్యకు తోడ్పాటు ప్రకటిస్తూ, కళాశాల యీ సంక్షోభ పరిస్థితికి కారణమైన [illegible]వర్గ అలసత్వాన్ని ఖండిస్తూ, [illegible]వం వెంటనే పర్యవసించుకోవాలని పురమాయించి, నవీన రాజకీయపార్టీల, ప్రెడ్ యూనియన్ నాయకులు, విద్యార్థులు డిమాండ్ చేశారు.

ఈనెల 15 న కాలేజీ ఆవరణలో అధ్యాపకుల అధ్యాన్నాన జరిగిన అఖిలపక్ష బహిరంగ సభలో వారు మాట్లాడుతూ అధ్యాపకులకు ప్రస్తుతంవున్న వేతనాలు పకాలంలో క్రమంగా చెల్లించేట్లు చూడటానికి తగిన గ్రాంట్లు యిచ్చిగాని, లేదా కళాశాలను స్వాధీనం చేసుకొని యీసంక్షోభ పరిస్థితిని తొలగించాలని, కళాశాలను సక్రమంగా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఆ విధంగా సభ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది.

సభకు సి. ఎస్. ఆర్. శర్మ కళాశాల అధ్యాపకులు శ్రీ చంద్రమౌళి రంగారావు అధ్యక్షత వహించారు.

ముందుగా వి. వి. ఎం. కళాశాల అధ్యాపకులు శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు స్వాగతం చెబుతూ కళాశాల అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దానికి ప్రధాన కారకులైన అధ్యాపకులను కళాశాల స్థాపించినప్పటి నామమాత్రపు వేతనాలు చెల్లిస్తూ మొత్తం వేతనాలు చెల్లిస్తున్నట్లు నంతకాలు చేయించుకుంటున్న దారుణ పరిస్థితిని వివరించారు.

జనతాపార్టీ నాయకులు, న్యాయవాది శ్రీ తోట శ్రీరామమూర్తి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుని కిచ్చే జీతం కూడా యీ అధ్యాపకుల కివ్వకపోవటం యీ కళాశాల పాలక వర్గ లోపమని అన్నారు.

జిల్లా ప్రెడ్ యూనియన్ నాయకులు ప్రముఖ న్యాయవాది శ్రీ కరవది వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ దాటిపోతున్న జీతాలతో బతుకు అవస్థలపడిన అధ్యాపకులకు ధన్యవాదాలు చెబుతూ, వారి వల్ల పాలక వర్గం అనుసరించిన వైఖరి ఏమాత్రం సమంజసమైంది కాదన్నారు. కొందరు కమిటీవారు కాలేజీని మూసివేస్తామన్నట్లు తెలిసిందని, అలా జరగదాన్ని విద్యార్థులు, ప్రజలు సహించరని హెచ్చరించారు. కళాశాల కమిటీ దూరదృష్టితో ఆలోచించి యీ

(మిగతా 7 వ పేజీలో)

లక్నో, జులై 16

23 మంది బాలికలతోసహా 182 మంది హోమియో విద్యార్థులను నిన్న మోహన్ హోమియోపతి కాలేజివద్ద నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందున అరెస్టు చేశారు.

బదులుగు బాలికలతోసహా 8 మందిని తరువాత బెయిల్‌పై విడుదల చేశారు.

పంటలు పోయిన మధ్య తరగతి రైతాంగాన్ని పన్నుల నిర్బంధ వసూలుతో వేధించరాదు!

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుల డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జులై 16

పంటలు పోయిన పలితంగా కనీసం 8 నుండి 10 ఎకరాల పేద మధ్య తరగతి రైతాంగంపై పన్నుల వసూలలో నిర్బంధ చర్యలు అవలంబించకుండా ప్రభుత్వం సడలింపు వైఖరిని చేపట్టాలని నిన్న శాసన సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు నాగిరెడ్డి, శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ డిమాండ్ చేశారు, రైతుల నుండి నిర్బంధంగా దాదాపు శిస్తువసూలుకు రెవిన్యూ అధికారులు పాల్పడుతున్నారని 329 నిబంధన క్రింద ఇచ్చిన నోటీసుపై ప్రసంగిస్తూ శ్రీ నాగిరెడ్డి తెలిపారు.

కమ్యూనిస్టు సభ్యులు పదే పదే వత్తిడి చేసిన మీదట శాసన గుంటూరు జిల్లాలో సర్వేచేస్తానని పంటపోయినట్లు పేదరైతులు సమయం పరిశీలిస్తామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు, శిస్తులు వసూలు చేయకపోతే చర్యలు తీసుకుంటామని గుంటూరు కలెక్టరుమండి జాహసీల్దారుకు ఆదేశాలు వచ్చాయని శ్రీ నాగిరెడ్డి తెలిపారు. పంటలు పోయి దెబ్బతిన్న పేద రైతాంగమే ఇంకా పన్నులు చెల్లించాల్సి వుందని వారి విషయంలో ఉదారంగా ప్రవర్తించమనాలని పేర్కొంటూ శ్రీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. క్రింద స్థాయిలో నిర్బంధ చర్యలకు పాల్పడకుండా వుండేందుకు వీలుగా వత్తిడి చేసే చెలిగ్రాం జారీచేయవలసిందిగా ఉపసంహరించాల్సిందిగా కోరారు.

పల్నాడు నిమకొండ ప్రాంతాలలో పైరు మిరప పంట మీద ఎకరానికి రు. 3 వేల పెట్టుబడి పెట్టిన రైతాంగం కనీసం మదుపైనా రాక దెబ్బతిన్నదని తెల్పారు.

రెవిన్యూ మంత్రి శ్రీ నర్సారెడ్డి ఒక

(మిగతా 7 వ పేజీలో)

పాక్ ఎన్నికల కమిషనర్ హంప్సన్

రావల్పిండి, జులై 16

అక్టోబర్‌లో జరగనున్న పాక్ ఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా లాహోర్ హైకోర్టు సీనియర్ జడ్జి మౌల్వీ ముష్తాక్ హుస్సేనను సైనిక పాలకులు నిన్న నియమించారు.

గత మార్చి ఎన్నికలకు పర్యవేక్షించిన న్యాయమూర్తి సజ్జాద్ అహ్మద్ ఖాన్‌స్థానంలో ఆయన వచ్చారు. భుట్టో పార్టీకి విజయం అనిచేసే విధంగా పజ్జాద్ మార్చి ఎన్నికలను జరుపుతాడు చేశారని ప్రతిపక్షాల ఆరోపణ.

ఇందిరాగాంధీ, చరణ్‌సింగ్‌లపై సభాహక్కుల ఉల్లంఘన ఆరోపణ

సభ్యుల నోటీసులపై డిప్యూటీ స్పీకర్ రూలింగ్ వాయిదా

న్యూఢిల్లీ, జులై 16

హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ కొద్ది రోజులక్రితం లోక్‌సభలో వ్యక్తం చేసిన అంశాలపై వ్యాఖ్యానిస్తూ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న పత్రికలకు విడుదల చేసిన ప్రకటనపై సభాహక్కుల తీర్మాన ప్రతిపాదనకు నేడు లోక్‌సభలో ప్రయత్నం జరిగింది.

జనతాపార్టీ సీనియర్ నాయకుడు శ్రీ గౌర్ శంకర్‌రాయ్ ఈ అంశాన్ని లేవనెత్తుతూ నేడు పత్రికలలో ప్రకటితమైన ప్రకటన ప్రకారం శ్రీమతి గాంధీ, హోం మంత్రి ప్రకటనపై సభా హక్కుల ధిక్కరణ దోషిలో, నేడు ఉద్దేశాలు ఆపాదిస్తూ వ్యాఖ్యానించారని అన్నారు. ఇది స్పష్టంగా సభా హక్కుల ఉల్లంఘన, సభాధిక్కారణ అని ఆయన అన్నారు,

సభాధ్యక్ష స్థానంలో డిప్యూటీ స్పీకర్ శ్రీ గోడే మురహరి, తాను ఆ ప్రకటనను పరిశీలించి సోమవారం రూలింగ్ యిస్తానన్నారు.

శ్రీ రాయ్, శ్రీమతి గాంధీ ప్రకటనలోని కొన్ని భాగాలను చదివి, ఇది సభా హక్కుల ఉల్లంఘన క్రిందకు యెలా వస్తుందో వివరించడానికి ఉద్యమించారు.

డిప్యూటీ స్పీకర్ తీర్పు చేసుకొని తాను సభలోనికి వచ్చేముందే శ్రీ రాయ్ నోటీసు అందిందని, దీని కేసుయినా ప్రాతమిక సాక్ష్యాధారముందా లేదా అని తాను పరిశీలించి రూలింగ్ యిచ్చిన తర్వాతనే తమ అభిప్రాయాలు చెప్పడానికి అనుమతించగలరని చెప్పారు.

హోంమంత్రిపై సభా ఉల్లంఘన నోటీసు

బీహార్‌లోని బెల్చిలో హరిజనులపై అత్యాచారాలపై సానుభూతి ప్రకటనకు కొద్ది రోజుల క్రితం జవాబిస్తూ హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ సభకు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపిస్తూ కమ్యూనిస్టు సభ్యులు, కాంగ్రెసు సభ్యులు శ్రీ చరణ్ సింగ్‌పై సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. దీనిపై కూడా డిప్యూటీ స్పీకర్ తన రూలింగును రిజర్వు చేసుకున్నారు, శ్రీ సి. కె. చంద్రప్పన్, శ్రీమతి పార్వతీ కృష్ణన్, కె. ఎ. రాజన్ [క్రమ్యూ], వి రాదయ, వి. పి. కదం [కాం] ఈ నోటీసులు ఇచ్చారు.

మామూలు పద్ధతి ప్రకారం అయితే మంత్రి నుండి వాస్తవాలు తెలుసుకోవాలని; ఆ తర్వాత ఒక నిర్ణయం తీసుకుంటానని శ్రీ మురహరి చెప్పారు.

నెల్లూరులాకాలేజీ విద్యార్థుల సమ్మె

నెల్లూరు, జులై 16

స్థానిక వి. ఆర్, లా కాలేజి విద్యార్థులు నేడు నిరవధిక సమ్మె ప్రారంభించారు.

ప్రిన్సిపల్ విద్యార్థి శ్రీసుబ్రహ్మణ్యరాజుకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ప్రిన్సిపాల్, కార్యదర్శి అంగీకరించ నందుకు నిరవధికంగా విద్యార్థులు నిన్న ఒకరోజు సమ్మెజరిపారు.

ఆ విద్యార్థికి న్యాయం చేకూర్చవలసిందిగా విద్యార్థులు ప్రిన్సిపాల్‌వద్దకు, కార్యదర్శివద్దకు రాయబారం వెళ్లారు. చర్చలు విఫలమైన పలితంగా నేడు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ విషయంలో జోక్యం చేసుకోవలసిందిగా కోరుతూ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌కు, పరీక్షల కంట్రోలర్‌కు టెలిగ్రాంలు పంపారు.

ఆ విద్యార్థి కాలేజీ మూడవబుడ్డు జీతం కట్టలేక పరీక్షలకు ముందు కట్టవత్సవికాలేజి అప్రీమలో చెప్పినదాన్నమ్మి ఆ ప్రకారం జీతం కట్టేందుకు వెళ్ళగా ప్రిన్సిపాల్, యాజమాన్యం ఆ విద్యార్థి తమ కాలేజీ విద్యార్థికాదని పరీక్షలకు హాజరయ్యేందుకు వీలులేకుండా చేశారు.

మన రాష్ట్రంలో రాజకీయాలు

పార్టీగానే రూపొందని 'జనతా' రాజకీయాలు

జనతాపార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఏర్పడి వంద రోజులు దాటింది. అలాగే జనతా భాగస్వాముల్లైన సిండికేట్, జనసంఘ్, బి. యల్. డి, సోషలిస్టు పార్టీ, చంద్రశేఖరి వంటి మాజీకాంగ్రెసు వాదులూ, జగ్‌జీవన్‌రాంగారి కాంగ్రెసు పరీ డెమొక్రసీ (సి. యస్. డి)లు విలీనమై లాంఛనంగా జనతాపార్టీగా ఆవిర్భవించి 75 రోజులు దాటింది. కేంద్రంలో జనతా ప్రభుత్వ శత దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ కాలంలో సాధించిన విజయాలపై జాగ్రత్త, వ్యాఖ్యలు బహాళంగా ప్రచురితమయ్యాయి. కాగా అదే సమయంలో పార్టీ అంటూ జాతీయంగా ఏర్పడిన తర్వాత కూడా పూర్వపు భాగస్వామ్య పార్టీల మధ్య అధికతర సమన్వయం, సాన్నిహిత్యం కలుగవలసిందిపోయి మరింతగా విభేదాలు, పైచేయిసాధించే తపనలు, వరిగంగా వివిధ రాష్ట్రాలలో నూతన జనతా ప్రభుత్వాల ఏర్పాటుసందర్భంగా ఉత్పన్నమైన సంక్షోభం గురించిన వార్తలు కూడా అంతే ఎరిగిన వర్తకుల కిక్కట్టి భాగస్వామ్య మాజీ పార్టీల, గ్రూపుల విభిన్న సిద్ధాంత ధోరణుల ప్రభావం రాష్ట్ర మంత్రివర్గాల విషయంలోనే కాక కేంద్రంలో విదారాలకు సంబంధించి జరుగుతున్న తర్జన భర్జనలలో కూడా వ్యక్తమవుతోంది. పార్లమెంటరీ విధానరంగంలో యిటీవల జరిగిన బహిరంగ వాదోపవాదాలు, మంత్రిత్వ శాఖల బదాలాయింపుల వంటి పనులలో కాక అనేక ఇతర ముఖ్యాంశాలపై విభేదాలు జనతా పార్టీ, ప్రభుత్వ ఉన్నత స్థాయిల్లో వున్న వాస్తవం కూడా ప్రత్యక్షమైనదిగానే ఎరిగి సందర్భాల్లో స్పోటక మవుతూనే వుంది. పార్లమెంటరీ రాజకీయ పద్ధతులపై లోక్‌సభలో జరిగిన చర్చకు సమాధానమిస్తూ కొత్తగా ఆ మంత్రిత్వ శాఖ బాధ్యతలను చేపట్టిన శ్రీ హెగ్డెకు ఒకటికి రెండుసార్లు తాను చెప్పినట్టు ఈ విషయంలో పార్టీ కోణాధికారి శ్రీ సి. బి. గుప్తా, పార్లమెంటరీపార్టీ వ్యవహార కార్యదర్శి శ్రీ రాంధన్‌లు, బీహార్‌లో మాజీ సిండికేటు నాయకుడు శ్రీ సత్యేంద్రనారాయణ్ సిన్హా వర్గం, మధ్య ప్రదేశ్‌లో మాజీ సోషలిస్టు వర్గం చేసిన కమ్యూనిటీ, వర్గీయ బెంగాల్లో శ్రీ పి.సి. సేన అనుకూలంగా వైఖరిపై సాగుతున్న వివాదాలేమీ జనతా పార్టీ ఒక సువ్యవస్థితమైన రాజకీయ పార్టీగా యింకా రూపొందింపజేస్తున్న సందేహాలకు దారి తీస్తున్నాయి. కాగా పార్టీలోని ఒకవర్గం (జనసంఘ్, బి. యల్. డి.) నుండి తమకెదురవుతున్న సవాళ్లను తట్టుకొనేందుకు ఏకాభిప్రాయంగా వారంతా సమావేశమై పరకం రూపొందించుకోవాలని మాజీ సిండికేట్ నాయకుడు శ్రీ యస్. కె. పాటిల్ పూర్వాశ్రమ సహచరులకు తాజాగా వ్రాసిన వివరాలు పార్టీలో ఈ కుమ్ములాటలకు ఏ దశకు చేరుకున్నాయో తెలియ చేస్తుంది. మిగతా పార్టీ లన్నీ జనతాలో "విలీనం" కాగా తమ పార్టీ మాత్రం అందులో "మునిగి" పోయిందని శ్రీ పాటిల్ వాపోవడం గమనార్హం. మరోవైపు తమ పి. యస్. డి. ఒక్కటే "నిజంగా" విలీనమైనట్లున్నదని శ్రీజగ్‌జీవన్‌రాం చేసినట్లు చెప్పబడుతున్న వ్యాఖ్య కూడా యిదే స్థితిని సూచిస్తుంది.

కాంగ్రెస్ నుండి జనతా ఏమి నేర్చుకోలేదా?

కాగా ఈ అంతర్గత విభేదాలు, వరసి రాజకీయాల కాట్లాటలే ప్రజలకు సంబంధించిన విస్తృత ప్రయోజనాలు మరుగున పడిపోతున్నాయి. వా రెదుర్కొంటున్న అనేక సమస్యలకు తక్షణ దీర్ఘకాలిక పరిష్కారాలకు జరిగే కృషి సహకారంగానే కుంటువడుతున్నది. మురా ప్రయోజనాలే పరమార్థం అయిన తర్వాత అందుకనుకూల, ప్రాంతీయ తత్వాలు యిరత అనర్థకాలు తలెత్తడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిస్థితి ఏ పార్టీ కైనా దీర్ఘకాలికంగా హాని చేకూర్చేదే తన్న విషయం తెల్పివెడదు. అందుకు అధికారంలో వున్న పక్షంలో యిలాంటి ధోరణులు తలెత్తడం పరిపాలనా క్రమంపైనా, ప్రజల సమస్యల పరిష్కారానికై జరిగే కృషిపైనా ప్రతికూల ప్రభావం కలిగిస్తుంది. గతంలో కాంగ్రెసుపార్టీలో మాయిలాంటి అనవస్థ ధోరణులే పార్టీలో ప్రజాతంత్ర పద్ధతుల వికాసానికి, చివరకు పతనానికి దారితీసిన అనుభవం వుందనే వుంది.

కాగా తద్విన్నమైన ప్రమాణాలను నెలకొల్పేందుకు కంకణం కట్టుకున్న జనతా పార్టీ యింత స్వల్పకాలంలో ఈ అవాంఛనీయ ధోరణుల తలెత్తడమే ఆశ్చర్యకరం. పార్టీలు, వీరాయింపులు పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం వగైరా సమస్యలపై చివరి దుర్గకలో కాంగ్రెసు పార్టీ పైకి శరణువే ఈ నాడు జనతాలో బలీయమైన వర్గం వ్యక్తం చేయడం యాదృచ్ఛికం కాదు.

అలాగే కాంగ్రెసు [శాకస్] ప్రతిష్ఠ పునరుద్ధరణకై శ్రీ సేన్ ప్రదర్శిస్తున్న ఆదుర్దా సి. బి. గుప్తాలో యు పి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ యస్. డి. తివారీ, ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ కె.సి. పంత్‌లు ఇటీవల తర్వలు జరపడం ఈ సందర్భంగా ఆసక్తికర పరిణామాలు.

— సి. రా.

కోర్కెల సాధనకై చేనేత కార్మికుల నిరాహారదీక్షలు

విజయవాడ, జులై 15

నూలు, రంగుల ధరలు తగ్గించాలని, నిర్వహించిపోయిన ఇట్టి విధుల అమలు తర్వగా తీసుకోవాలనీ నూతన ధరలను 1975 నవంబరు స్థాయికి తగ్గించాలని, తదితర డిమాండ్‌ల సాధనకై చేనేత కార్మికులు నేడు పలు కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు

చీరాలలో

చీరాలలో 15 మంది చేనేత కార్మికులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు. నిరాహారదీక్షలను ప్రకాశంజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ పెరవలి శ్రీరాములు నాయకత్వం వహించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో స్థానిక కాంగ్రెసు నాయకులు యితర పెద్దలుసందేశ మిచ్చారు.

మంగళగిరిలో

మంగళగిరిలో 3 వ వార్డు చేనేత కార్మికులు, సిహెచ్. యల్ మంద మార్గాల విద్యుత్ మగ్గాల్ మొత్తం 36మంది నేటి ఉదయం డిప్యూటి తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష ప్రారంభించారు.

అంతకుముందు ఐక్య కార్యాచరణ కమిటి ఆధ్వర్యాన ఆంజనేయస్వామి మిద్దె నుండి ఆందోళనకారులు ప్రదర్శనగా కలెక్టరాలికి వచ్చారు.

నిరాహారదీక్షలు ప్రారంభానికి ముందుగా జరిగిన బహిరంగసభను ఎడ్లగ చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ చేబ్రోలు వెంకటేశ్వర్లు అధ్యక్షతవహించారు. శ్రీ పి. బాబూరావు పరిచయ వాక్యాలు పలికారు.

చేనేత కార్మికసంఘ కార్యదర్శి, పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం కార్మికుల న్యాయమైన కోర్కెలను వివరిస్తూ సమస్యలు పరిష్కారంకాకాలంచేతఉద్యమాన్ని ఉధృతం చేయ దానికి సన్నద్ధం కావాలని, చేనేత కార్మికులు ఆందోళనకు సోదర కార్మికులు చేయూత విధ్యాలని కోరారు.

మార్క్సిస్టు పార్టీకి చెందిన శ్రీ కంటె కామయ్య సంఘీభావం వ్యక్తం చేశారు.

చేనేత పారిశ్రామిక సహకార నాయకులు శ్రీ రామనాథం సీతారామయ్య, డైయింగ్ వర్కర్స్ యూనియన్ తరపున శ్రీ బొంతల వెంకటేశ్వర్లు, చేనేత కాంగ్రెసు తరపున శ్రీ కోటేశ్వర రావు ప్రసంగించారు.

సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మోహన్ ధారియాకు, రాష్ట్ర చేనేత శాఖామంత్రి శ్రీ కె. వి. కేశవులకు టెలిగ్రాంలు పంపారు.

ఏలూరులో

ఏలూరులో 15 మంది చేనేత కార్మికులు శ్రీ హన్నీల రామలింగం, శ్రీకనకం రామోహన్‌ల నాయకత్వాన నిరాహారదీక్షలను కలెక్టర్ కార్యాలయంవద్ద ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో చేనేత కార్మిక నాయకులు శ్రీ కడుపు రాములు, కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. సర్వేశ్వర రావులు మాట్లాడుతూ ఆందోళన లక్ష్యాలను వివరించారు.

తర్వాత శ్రీ కడుపు రాములు, శ్రీఅల్లాడి వీరరాజు, కనకం సాంబశివరావు, నాయకత్వాన 200 మంది కార్మికులుఊరేగింపుగా వెళ్ళి కార్మికుల కోర్కెల పత్రాన్ని జిల్లాకలెక్టరు శ్రీ రాంబాబుకు సమర్పించారు.

చేనేత కార్మికుల సహకార సంఘాలకు త్వరితంగా రుణాలివ్వడం జరుగుకుండని కార్మికులకు కలెక్టరు హామీ యిచ్చారు,

బందరులో

బందరులో యీ రోజు ఉదయం కోనేరు సెంటర్‌లో ప్రారంభమైన నిరాహార దీక్షలలో 15 మంది పాల్గొన్నారు.

శిబిరం ప్రారంభోత్సవ సభకు కృష్ణా జిల్లా చేనేత సంఘం అధ్యక్షులు శ్రీ త్యాగ బత్తుల కోటివెంకట కనయ్య అధ్యక్షత వహించారు. శిబిరాన్ని శ్రీ కుప్ప వెంకట రామశాస్త్రి ప్రారంభించారు.

చేనేత కార్మికుల సమస్యలను వివరిస్తూ మాజీ రాజ్యసభ సభ్యులు శ్రీ కాటూరి ధనుంజయ మల్లిఖార్జునుడు, శ్రీ టి. వీరనాగులు ప్రసంగించారు. సభ ప్రారంభంలో శ్రీ పి. నాగేంద్రం స్వాగతం చెప్పారు.

నిరాహారదీక్ష కార్యక్రమంలో పాల్గొంటున్న వారిలో శ్రీయుతులు దిగ్గి కోటయ్య, కె మూర్తిరాజు, జి. పాండురంగారావు, ఎ. నిరాంజనేయులు, వి. మల్లిఖార్జునరావు, పి. ఉమామహేశ్వరరావు, కె. అక్కమరావు, వి. వెంకట శివయ్య, వి. కోటేశ్వరరావు, టి. రాఘవయ్య, టి హెచ్. యస్. కాటారావు, ఎ. వెంకన్న, కె. పెద్దిరాజు, ఎ. వి. మల్లిఖార్జునరావు, జనసమాజులు పాల్గొంటున్నారు.

నిరాహారదీక్షలకు తోడ్పాటుగాసాయంత్రం జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర చేనేత సంఘం అధ్యక్షులు శ్రీ మెట్టపీరయ్య వర్షసంగిస్తూ 2 కోట్ల మంది వర్షకులకు జీవనాధారమైన చేనేత పరిశ్రమను ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని వివరించారు. సభలో యింకా జనతాపార్టీ నాయకులు శ్రీ ఇండి రంగారావు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ మోపుమూడి శ్రీ హరి రావు, ముదివర్తి కాన్సిలర్ మాజీ చైర్మన్ శ్రీ తుమ్మలపల్లి శ్రీరామమూర్తి పట్టణ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కె. సుబ్బారావు, హరిజన సేవాసమితి నాయకులు శ్రీ యర్. వెంకట్రామయ్యలు వర్షసంగించారు.

చల్లపల్లిలో

చల్లపల్లిలో యీ రోజు ప్రారంభమైన నిరాహారదీక్షలో జరుగుకు కార్మికులు పాల్గొన్నారు.

నిరాహారదీక్ష శిబిర ప్రారంభోత్సవసభకు శ్రీ మెట్టపీరయ్య అధ్యక్షత వహించారు. జిల్లాచైతన్యసంఘ నాయకులు శ్రీ కంకరంనేని అయ్యప్పరావు, రిలీఫ్‌ని మల్లిఖార్జునరావు, ఎ. భద్రరావు, మల్లిపూడి అప్పారావు, బూడిద చంద్రయ్య కనకం అప్పలనాయుడు పాల్గొన్నారు, శ్రీ బొమ్మన చంద్రరావు నాయకత్వం వహించారు.

ప్రదర్శన

అంతకు ముందు 500 మంది చేనేత కార్మికులు పట్టణ ప్రధాన వీధులగుండా ప్రదర్శనగా వెళ్ళి ఆర్. డి. వోకు తమ కోర్కెల పత్రాన్ని సమర్పించారు.

తూర్పు గోదావరి జిల్లా వీరర్వ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పడాల రామారావు చేనేత కార్మికుల లెవర్కొంటున్న ఇబ్బందులను ఆర్. డి. వోకు వివరించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ హ్యాండ్‌లూమ్ వీవర్స్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మువ్వన రామారావు ఒక ప్రకటనలోనూ నూలు, రంగుల రసాయనాల ధరలు విపరీతంగా పెరిగిపోవడంవల్ల చేనేత పిల్లలు పీడుకు పోవడంవల్ల చేనేత కార్మికులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, తలపోరాడిన దుస్థితి ఏర్పడిందని అందువల్ల చేనేత కార్మికుల ఇబ్బందుల పరిష్కారానికి అవసరమైన సహాయక చర్యలను వెంటనే చేపట్టవలసిందిగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

సిరిసిల్లలో

నూలు రంగుల ధరలు తగ్గించాలని, చేనేతవస్త్రాల విక్రయాలు కొనుగోలు చేయాలని, కనీస వేతనాలు అమలు జరపాలని కోరుతూ కరీంనగర్‌జిల్లా సిరిసిల్లలో నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట జిల్లా చేనేత కార్మికసంఘ అధ్యక్షుడు శ్రీ సి. ప్రభాకర్ నాయకత్వాన 10 మంది చేనేత కార్మికులు రిలే నిరాహారదీక్షలను ప్రారంభించారు.

నిరాహారదీక్ష చేస్తున్న వారిలో యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ శంకర్ శ్రీ కె. మైలయ్య, శ్రీమదనయ్య, శ్రీరామచంద్రం, శ్రీ రామలింగు వర్షళ్ళకులు వున్నారు.

రేవల్లెలో

రేవల్లె, జులై 15

రేవల్లె తాలూకా ఐక్య చేనేత కార్యాచరణ కమిటీ నిర్ణయానుసారం ఈ రోజు తనగాల దళంవారు తాలూకా ఆఫీసు వద్దు రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

దళంలో శ్రీ రాదాబత్తుని గురుమూర్తి, జిల్లా చేనేత సమాఖ్య కార్యదర్శి, శ్రీ కొత్త వంపుశ్యామయ్య, శ్రీ రాదాబత్తుని శ్రీగురుమూర్తి, శ్రీ గోలి రామలింగం, శ్రీకొక్కిరాల సూర్యప్రకాశరావు పాల్గొన్నారు

21 వ తేదీవరకు ప్రతి రోజు దళాలు పాల్గొంటాయి.

బలహీనవర్గాలకు అత్యవసరసరఫరాల పంపిణీకై ప్రభుత్వ సేకరణ పద్ధతి

ప్రభుత్వం పరిశీలిస్తోందని కేంద్ర మంత్రి శ్రీ మోహన్‌ధారియా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 15

బలహీనవర్గాలకు సరసమైన ధరలకు అత్యవసర సరుకుల పంపిణీకి, శాశ్వత ప్రభుత్వ సేకరణ పంపిణీ విధానాన్ని చేపట్టేందుకు ప్రభుత్వం పరిశీలన జరుపుతోందని కేంద్ర వాణిజ్య సహకారమంత్రి శ్రీ మోహన్ ధారియా నేడిక్కడి చెప్పారు.

"ప్రజా పంపిణీ అవసరాలు, చేనేత సరుకులు "పేటెంటు పేపాలు" అన్న అంశంపై భారత వాణిజ్య పరిశ్రమల సంస్థ (అహమ్మదాబాద్) 12 వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సు ఆయన ప్రసంగోత్సవం చేస్తూ పై అంశం తెలిపారు.

కేంద్ర, విదేశీ పంపిణీ వ్యవస్థ ద్వారా బలహీనవర్గాలకు అత్యవసర సరుకుల పంపిణీకి, ప్రభుత్వ సేకరణ పంపిణీ విధానాన్ని చేపట్టేందుకు ప్రభుత్వం పరిశీలన జరుపుతోందని కేంద్ర వాణిజ్య సహకారమంత్రి శ్రీ మోహన్ ధారియా నేడిక్కడి చెప్పారు.

"ప్రజా పంపిణీ అవసరాలు, చేనేత సరుకులు "పేటెంటు పేపాలు" అన్న అంశంపై భారత వాణిజ్య పరిశ్రమల సంస్థ (అహమ్మదాబాద్) 12 వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సు ఆయన ప్రసంగోత్సవం చేస్తూ పై అంశం తెలిపారు.

కేంద్ర, విదేశీ పంపిణీ వ్యవస్థ ద్వారా బలహీనవర్గాలకు సరసమైన ధర

కిస్సాకుర్సీకా చిత్ర కథ

పి. జీ. తరువాయి

[illegible] పరిస్థితి పీకులాడిపోయి పోటీమంత్రి తప్పుకోయాడు.

ఇప్పుడిక గంగారామ్ ఏకగ్రీవంగా ఎన్నికయిపోయాడు. జనగణదేశానికి అధ్యక్షుడయిపోయాడు. రాజధానికి కారులో హుషారుగా బయలుదేరాడు. అక్కడ దేశపాండే ఎదురొచ్చాడు. అయ్యా అధ్యక్షులవారి పర్యటన నిమిత్తం ఏర్పాటు ప్రయత్నంగా నంగి నంగి పరిచయం తీసుకున్నాడు. మూగ పిల్లి జనతా పెదవులో చిరునవ్వు, చేతులో పూలమాలతో మనస్కారం పలికింది.

మంత్రి మండలి సమావేశంలో మూడవ అధ్యక్షుడు వచ్చేశారని హిందీలో ఓ వక్తృత్వం చేశాడు. చీఫ్ సెక్రటరీ మీరా జోషీ సెక్రటరీ గోపాల్ అని ప్రకటించేశాడు

నవీన నాయకుణ్ణి చేసిన మీరాకి మహానాయకుడుగా ఉంచి పరిస్థితిలో కన్పలేనివి చిక్కులూ, బాధ్యతలూ తగులుతాయని గోపాల్‌కి అర్థమయిపోయింది. మీరాకిది పట్టిందిగాదు నేడుగా సహకారానికెక్కింది కిక్కు.

అధ్యక్షభవంతికి గంగారామ్‌ని తీసుకెళ్ళాడు దేశపాండే పనక గదిని చూపించాడు మిసిమిసీని పరిచయం చేశాడు ఆమె పనకల సౌకర్యాలూ అందక్కర్లేదు సమకూర్చి పెడుతుంది తక్కువి పాసియాలు అందించింది బట్టలు వేయడానికి అధ్యక్షులవారి పర్మిషన్ అడిగింది గంగారామ్‌కింకా గందరగోళం. తెల్లారుగానే అధ్యక్ష కార్యాలయానికి తీసుకెళ్ళాడు దేశపాండే అధ్యక్ష పీఠాన్ని చూపించాడు

గంగారామ్ గద్దెనెక్కి ఠీవిగా కూర్చుండగానే అది భయంకరమైన కుదుపుతో అతన్ని కిందకి తోసి పారేసింది అంతలో చిన్న పద్యం అందించుకుని ఈ అష్ట అదిక స్మాలు తడిసిందనే

మనిషిక్కిన విచ్చెనవిక
తోసెయ్ తోసెయ్
ఇంకెవ్వడు ఎక్కకుండ
బడెయ్ చేసెయ్
నీకు సాయమిచ్చినోళ్ళ
నొదిలై వదిలై
జనతకిచ్చిన హామీ కాలానై రాజై
రెండు చెవుల్లో చిటికెడు నూనెన్ పోనై
తలస్నానం చేసేస్తే పేరుగోల నైనై
దద్దాన్ బతుకు
జల్సాగా తిరుగు
నేనే సత్తా నేనే చిత్తా
నన్నే కలుపు నన్నే కొలుపు
నమ్మమింటి ఈ లోకంలో నా
వాకం దొంకదు ఎచ్చోటైనా
ఈ దాదిన మనేమి చేసినా
ఎదురుండదు నీ కెవ్వరినించీ!

అభినందనలు తెలపడానికి చీఫ్ సెక్రటరీ మీరా, హోం సెక్రటరీ గోపాల్ వచ్చారు గంగారామ్ చంటికు నడిలా కేరింతలు కొడుతున్నాడు. అధ్యక్షుడివయ్యావు గనక రాజధాని సత్తా పెట్టుకో. తిరిగిందా అన్నాడు గోపాల్. ఆ తర్వాత పద్దతిగా గిరీశంలా పోజుకొట్టి జనగణ దేశం ఆర్థిక పరిస్థితులూ, ఒక విశేషణ అంటూ స్పీచ్ ఇచ్చేశాడు [illegible]లో అంటూ కేకలేసే జనానికి మరికానిని గంటలు వారిస్తే గొడవా ఉండదంటూ పాయింటు తేల్చాడు

అర్ధరాత్రి దాటి ఎక్కడో గాఢంగా నిద్రపోతున్న గంగారామ్ హఠాత్తుగా మేల్కొన్నాడు, చుట్టూ చూశాడు. పంగు కిటికీమీద పదిలేసిన వాటన్నిటిని ఎలకలు [illegible]న్నాయి. అంతే. అమాంతంగా దేశపాండే గదికి [illegible]గుతీశాడు. మరో పిల్లని వక్కలా వేసుకు గుడు పెడు [illegible] దేశపాండే దగ్గరు లేదాడు. యజమానులూ మంత్రి [illegible]లూ ఎప్పుడు చేయమని అధ్యక్షుల [illegible]దేశం అర్ధరాత్రి యమర్జెంటు మీటింగు మొదలు సత్యం అంతా అవుతున్నా కప నులుము కుంటూ కొట్టిలుపోలుకు అవదానావధానగుమ్మ... ఒక్కొక్కడికి కట్టి దాయస్సు నైట్ గౌనులు... దున్నపోట్ల చుట్టుకున్న వాళ్ళు ఎక్కడో ఉన్న అదిపిల్ల గౌన్‌లు అడ్డంగా కట్టుకున్నవాళ్ళు... అంతా అర్థమైన ప్రదర్శన. సరే - మొదలయింది మీటింగు, అర్థి-మెడిన "యారేకా" అని అరిచినట్టు మొదలెట్టాడుగంగారామ్ విషం తెలిసిపోయిందన్నాడు. ఎలక మనకాతికి కర్తవన్నాడు, దాన్ని దంపకపోతే ఈరోజు ఏకైక కర్తవ్యమన్నాడు, "ఎలకలు పట్టండి! మీకు ఎలకలు దంపండి" అవే రక్కుటా పిక్కటిల్లే వినాదాల మధ్య మంత్రిమండలి సమావేశం వాయిదాపడింది,

ఇక ఎలకలుంచే ముప్పుకర ఉద్యమకాండ ప్రారంభం, ఒక స్పెషల్ ఆఫీసర్ వచ్చాడు. ఒక అక్కున్న అధికార విచారణ కమిషన్ వేసి, వేనకు వేలపైప్పు అయ్యానుంచి ఈ మూలకి తిరిగేసి, మరిగేసి, పెద్దపట్టి 19వాలు తదివేసి, పదులపదుల సమర్థులైన నిపుణుల్ని సంప్రదించి- అయ్యా ఎర్రదురాం ఒక విచారణ కొచ్చింపన్నాడు ఏమిటాధారణ! అధ్యక్షుల వారిడిగారు, "అయ్యా అధ్యక్షులవారూ! ఈ ఆరాధాన విచారణతో కథానికే మహత్తు ప్రాముఖ్యత గలది అదేమిటంటారూ! చెప్తానండి, ఎలకల్ని తంపాలంటే మనకి పిల్లులు కావాలి,"

అటుతర్వాత మరో నన్న పత్రం బయటపడింది జనగణ దేశంలో పిల్లులేవు. అధ్యక్షుల వారి వద్దకు శ్రీ మాన్ డబుల్ డీలర్‌ను దేశపాండే తోడ్కొనివచ్చాడు రెండు దేశాలవారూ గిసి గిసి బేరసారాలు సాగించగా చివరికో కొలిక్కొచ్చింది వ్యవహారం జనగణ దేశంలో కుక్కలకేం లోటులేదని చెప్పాడు దేశపాండే, కనకా—కుక్కల్ని జనగణ దేశం ఎగుమతి చేస్తుంది, కదుదుగా శ్రీమాన్ డబుల్ డీలర్ నుండి పిల్లల్ని దిగుమతి చేసుకుంటాడు గంగారామ్ కంటా కంగారీ అవకతవక బేరంలా కనిపించి గంధరగోళ పడిపోయాడు, వెంటనే దేశపాండే కల్పించుకుని విదేశీ వాణిజ్య శాఖతుపాయలూ, పాదకబాధ బాధలొచ్చినీటిని వివరంగా చెప్పాడు. అసలు కుక్కల ఎగుమతి పిల్లల దిగుమతిలాంటివేవీ జరగవులెంచని అభయమిచ్చాడు.

జరిగేదల్లా ఏమంటే వచ్చే లక్షల డాలర్ల విదేశీ మారకం విల్పని శ్రీ మాన్ డబుల్ డీలర్, అధ్యక్షుల వారూ తానూ కలిసి పంచుకుని భద్రంగా విదేశీ బ్యాంకులో ఉంచుకుంటామని చెప్పాడు. ఇంకేముంది! అధ్యక్షుల వారికి ఆకాశమంత ఆనందం.

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా నుండి అప్పుడే దిగొచ్చిన మిస్టర్ ర్యాట్ కిల్లర్‌గారితో ఒక మహాసభ జరిగింది. అసలు ఎలకల్ని తంపడమంటే జాతిసమస్య కాదూ, అది మానవ సమస్యా అన్నాడా రాట్ కిల్లర్. ముప్పుర ఎలక హంతక కమ్యూనిటీ బ్రాజెక్టులూ, బ్లాకులూ ఏనా టు చేయాలి తర్వాత ఎలకల్ని తంపిన మనుషులకి డబ్బు రూపేణా ప్రోత్సాహ మివ్వాలి. ఎంతయినా మిస్టర్ ర్యాట్ కిల్లర్ ది అమెరికా బు రెసంటూ ముగిసి ముగ్ధులయ్యారు అధ్యక్షుల వారు తంపిన పతి ఎలకా పని రూపాయలు ఇవ్వాలా మొహాలో అంటూ సిందోలా వేయించారు

ఇహపుడుతూ వంపకాలకి స్పెషల్ ఆఫీసు ఎన్నాలు చేశారు వేలాదిమంది ప్రజాపరిక ఈ ప్రోత్సాహక ఇహుమతులు పొందారు తంపిన ప్రతివారికీ తీసుకెళ్ళి చూపించి ఒక రూపాయి కడితే సర్టిఫికెట్ ఇస్తారు ఆ సర్టిఫికెట్ తీసుకెళ్ళి పీ కౌంటర్ దగ్గర చూపితే ఎనిమిది రూపాయలు ఇహుమతి ముడుతుంది తిరా! ఆఫీసరులకు మూడు రూపాయలు ముడతాయి ఎలకను తంపిన మనిషికి ఎనిమిది రూపాయలు గిడతాయి ఇలా లక్షలాది రూపాయలు వంగాయి ఆక్షలాది ఎలకలు తన్నిపట్టు లెక్కలు చూపారు దేశంలో మూడు వేనకు వేల ఎలకలు జబర్దస్తీగా తరుగుతూనే వున్నాయి

మూడేళ్ళ జనతాపాలన కొన్ని ఎలకల్ని తంపింది అనీకుకు తెచ్చింది పెద్ద సంచలనం! సద్దింది వాంతా చుట్టు మూగారు. గుట్టు వ్యగించి ఎలకలపంకా అర్థి పంకా మార్చిమార్చి చూపారు చివరికి చీఫ్ సూపరింటెండెంట్ గాడు గొంతు సవరించి మొదలెట్టాడు

ఈ ఎలకల్ని తంపించి నువ్వేనా! తల ఊపింది జనతా.

ఇక ఆ పిల్లపై వక్కల వర్షం! ఎక్కడుంటారో! ఏ పద్దతిలో! ఏ కిమి సంహారంలో! ఆ మందు రసీదు ఉందా! అసలునువ్వే తంపినట్టా దాఖలాచూపిచ్చి! ఎవరో తంపి ఉంటే నువ్వే బొంకతనంచేసి ఉండొచ్చుగా! ఇనంతా పెద్ద పరిలాపకం! ఎన్నడూ కనీ వినీ ఎరుగనిది! ఒక నూతనపరిస్థితిని ఎదుర్కొంటున్నాం. పలానాపలానాసంస్థలో ఎలకల్ని తంపినా, ఇంతంత మొత్తాలంటూ బహుమతులు యిచ్చినా ఇంకా మే మెన్నడూ ఊహించనదిని జరిగింది సరే! ఈ తచ్చిన ఎలకల్ని ఇక్కడి పదిలపరి. ఇక ఇంటికిపోతే మొత్తం వ్యవహారాన్ని ముగించేయకు ఒక ద్యావ్తు అఫీసరని పంపిస్తాం ద్యావ్తులో నువ్వే ఆ ఎలకల్ని తంపినట్టు రుజువయితే చీఫ్ సర్టిఫికెట్ రోస్టులో పంపుకాం. నీకు తెలుగదా! మేం విన్నహాయిం ఎంతైనా రూపాయలే రూపాయే గదా మరి!

పెరిగిగుం జనతా డీలా పడిపోయింది అధ్యక్షుకి ఇంటి కెళ్ళింది తంపిన ఎలకల్ని గంగారామ్‌కి చూపించింది. ప్రియురాలి జనతాను చూసినందుకు సంబరపడిపోయాడు గంగారామ్ మరీ ముఖ్యంగా ప్రభుత్వ కార్యక్రమాలకు జనతా సహకరిస్తోందంటే ఇంకా ఖుషీ అయ్యాడు. కానీ అప్పటికే చాలా ఆలస్యమైపోయి ఉన్నాడు. తొత్తిగా టైమే లేదు. మరో పారి కలుసుకొమ్మనిచెప్పి హడావుడిగా వెళ్ళిపోయాడు చిత్తిపోయింది జనతా.

గంగారామ్ పైన దేశపాండే ఇన్‌ఫ్లూయన్స్ రోజు రోజుకు పెరిగిపోవడం గోపాల్‌కి నచ్చకపోయింది. మీరాకి సంగతి గట్టిగా చెప్పాడు మీరా పెద్దగా పట్టించుకోలేదు. అప్పట్లో నేను నృపతిని అణగారిన పైపెచ్చుగాడు గాడు గంగారామ్‌మీద పెత్తనం ఏంచేస్తాడు తెమ్మనుకుంది

స్వామిజీగా మారిన కనికట్టు తంత్రగాడు ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు. పాశ్చాత్య ప్రత్యేకర తాహనమైన దైవాంశసంభూత మూషికమునీ హఠాత్తుగా మాయమయిపోయాడని ఆగ్రహించారాయన గంగారామ్‌కు మనేది పట్టుకుంది ఏం భయంలేదు తిన్నగా ఉండమని చెప్పింది మీరా. రాజకీయాలంటే "రాజీ కళ" అంటుంది మీరా. స్వామివారి దర్శనం చేసుకున్నాడు గంగారామ్ తన పాపానికి ప్రాయశ్చిత్తంగా ఓ చిన్న స్వర్ణమూషిక విగ్రహాన్ని సమర్పించుకున్నాడు. కుటుంబ సభ్యమైన విక్రమిని చప్పరిస్తూ ఆమరణ నిరాహార దీక్షను ముగించారు స్వామిజీ.

మద్యపాన నిషేధవారం, అటవీ సంరక్షణ ఉద్యమం, అనాథ రక్షణ—ఎన్నో పథకాలకు అధ్యక్షుల ప్రారంభోత్సవం చేశారు. అన్ని ఆ పేరరికం నిర్మూలనకే

ఒకనొకనాడు సేల్ గరీబాటన్‌ను తీసుకొన్నాడు దేశపాండే. అధ్యక్షులవారిని చూసి ఓ చిన్నకాస్త ఫ్యాక్టరీ, మరో టొమ్మ తయారీ కర్మాగారం కాంక్షన్ చేశాడు పేదరికం నిర్మూలనలో సేల్ అందించిన సహకారాన్ని అధ్యక్షుల హర్షించారు. అందుకే రెండు కోట్ల రూపాయల సబ్సిడీ యిచ్చారు. దాన్ని తర్వాత పన్నుల రూపేణా వసూలు చేస్తారు.

సేల్ ధనవంతిపాడ్ జిల్లాలో అధ్యక్షుల వారికి కోపమొచ్చింది చూశారా నాతరా ఏ బ్యాంకులూ ఏమిటోళ్ళూ, ఫ్యాక్టరీలూ, పత్రికల్నిటినీ జాతీయంచేసి పారేస్తానంటే, అన్నట్టు సోషలిజం చేయలు ముసుదుకు కూడాలేకు తెల్సా! అన్నాడు

అంతలో దేశపాండే అడ్డొచ్చాడు ఒక్కోసారి సోషలిజం కోసమే ఒక అడుగు వెనక్కు వేయక తప్పదన్నాడు. ఆ మాటకొస్తే లెనిన్ అలా చేయలేదా ఏమిటీ అన్నాడు. జిల్లాగాడు వెళ్ళిపోయేముందొక కరెన్సీ నోట్ల గుట్టను అలాగే మర్చిపోయి వెళ్ళిపోయాడు జిల్లాకో దర్బార్ హాలుపుడిలో ఉన్న గంగారామ్‌ని చూడటానికొచ్చింది జనత. సేల్ జిల్లా భవంతినుండి బయటికి వెళ్ళేదుపుకు దారి పరిచేయడానికి గార్డుని జనతాను వక్కకి లాగేశారు.

ప్రభుత్వ ఆదాయం ఉత్పత్తిని అధ్యక్షులు ప్రారంభించారు, ఒక ఇంజినీర్, ఒక ప్రాణామికవేత్త మరో స్మగ్లర్లకు పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ నిచ్చారు. (హిందీలో పద్మమంటే దగాకోరు అని అర్థం) అధ్యక్షులవారు "జనతా జనార్దన్" అనే నినాదమును తనకు తానే ఇచ్చుకున్నారు.

ఇక దేశంనుండి పేదరికాన్ని తరిమి తరిమి కొట్టారు. గనక వనస్పతి దరలు పెంచితే సేల్ తేళ్ళవాలాకి పేదరికం పోతుందని అధ్యక్షుడికి దేశపాండే సలహా ఇచ్చాడు.

అసీరాక దరలు పెరగడమంటే దేశ ప్రగతికి మానవ అన్నట్టు వెంటనే వనస్పతి దరలు పెంపుకై అధ్యక్షులు ఉత్తర్వు చేశారు. ఆ చేర్తోటే సేల్ తేళ్ళవాలాకి వనస్పతిని కత్తిపట్టే రసాయనం దిగుమతికి లైసెన్స్ కూడా ఇచ్చారు.

ఇంతా ఇలా ఉండగా, అక్కడ జనతా అధ్యక్ష భవంతిలోకి వెళ్ళడానికి గేట్ దగ్గర తంటాలు పడుతూనే ఉంది. అధ్యక్షులకు జనతాను చూసే వ్యవధి లేదు.

వీధిలో డాన్సుచేసే బంధు పాడుకొంది;
అంతా ఆ గద్దె మహాత్మ్యం!
ఎంతయినా చిత్ర విచిత్రం!
వాగ్దానాలను మరచెను నేతా
ద్రారే పేర్లై పోయెను గదా
జనతా సౌధమ్ం తిరిగిపోయెను
జయహో జనతా జయహో +నతా!

జబ్బు పడింది జనతా. డాక్టరువచ్చి పరీక్షించాడు. బాలా సీరియస్ అన్నాడు అన్నం తినొద్దు అవమానాలూ, తిట్లూ లేను.

మంచిపిళ్ళంటాడా లాగు పడవను. రాయకు

ఎదవడం విషేరం. కష్టిష్ట కుదరవు అన్నిటికీ ఒక్క మాటయినా ఎదురుచెప్పకు

మరి అధర్మం పెరిగిపోతోంది మిత్రోవని స్వామీజీ విరసిస్తున్నాడు గంగారామ్ రాజీనామా ఇవ్వాలంటున్నాడు. మంత్రిమండలిని రద్దు చేయాలంటున్నాడు. విద్యార్థులు యువకులు మహిళలచే నిరసనలు జరిపిస్తున్నాడు వచ్చిసాయిని అధ్యక్షుని కలుసుకున్నాడు ఇలా అల్లరిచేయడం సమ్మక ద్రోహమన్నాడు నా ఆత్మసాక్షికి. కిమ్మనకి రాయం కాదా అన్నాడు స్వామి గంగారామ్ అయినకు నచ్చిన్ని తనపేరక నిర్మూలనకి తోడ్పాటు కొనసాగిస్తున్నాడు.

స్వామిజీ తన మంత్ర శక్తులను అట విడువు నిన్నాడు. కిష్టంలాంటి దుర్బిణీ చేసి వేసుకులాడాడు. ఓ మురికివాడ, ఓ జారవాడ పాడు పడిన గ్రామం కనిపెట్టాడు అక్కడంతా పేదరికం పోగుపడుతోంది. స్వామీజీ మంత్ర శక్తి వాడు సమ కురికివాడలో అకాశహర్మ్యం వెలిసింది జారవాడ సమ సంతో మాయమయిపోయింది. సమ్మ కెలాటా మండి వంద అంస్తుల భవనం ఆవిర్భవించింది. పాడు పడిన గ్రామాన్ని అద్యాయువ పేరుతో తుడిపివేశాడు.

మంత్ర మహిమలు సజావుగా సాగిపోతున్నాయి సేల్ థిల్లా గోమను సంచుల్ని, తక్కెర గోతాముల్ని గుడుకాయ స్వాహా చేస్తున్నాడు సేల్ గరీబ్‌దాస్ యంత్రాలని మింగుతున్నాడు వేల్ తేల్‌వాలా సబ్సిడీల్ కరకర నమిలేస్తున్నాడు.

మరో పక్క మంచివిభ్ర రేషన్ పాలు కిరోసిన్ కోసం పథకాల హడావుడితో తొక్కలాటి క్యూలో పడిగాపులు గాస్తున్నారు పేద గాయకులు, సర్కస్ పాటలు పాడుతున్నారు ప్రకటనలకి కనీసం నలుగురు పిల్లలైనా లేకపోతే ఈ రకరకాల క్యూల్లో నిల్చోవడం అసాధ్యమని ప్రచారం చేస్తున్నారు.

కార్మికులు, యువకులు, మహిళలు ఇలా అంతా విరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ఉద్యోగ నిష్క్రమణలు, దరలు తగ్గించకపోతే, బ్లాకు మార్కెటను అదుపుకు పెట్టాలనీ నినదిస్తున్నారు రాజ్యసభలోనిలు తలా ఒక తమ్ము తంతున్నారు.

గంగారామ్ బెంగపడ్డాడు ఒకటి కాదు, రెండు కాదు, వారం రోజులు గడిచిపోయాయి ఇంకా ఒక్క ప్రాంతం బోత్సవమూ చెయ్యలేదు బొమ్మల ఫ్యాక్టరీ ప్రారంభోత్సవాన్ని దేశపాండే ఎన్నాడు చేశాడు. ఉత్సవానికి జనతాను పోలీసు ఎస్కార్టులో తెచ్చాడు అధ్యక్షుడాపిల్లను గుర్తు పట్టలేదు ప్రజల బంగారు భవిష్యత్తుకే చిహ్నాలనిబొమ్మల్ని చూపిస్తూ వసంగించాడు.

మీరా నుండి అగ్నిపర్వతం కొనసా కూడ్చుకొన్నాడు జాగ్రత్త అంటూ హెచ్చరించాడు గోపాల్. మీరా విస్ఫోటనం ప్రకటించింది సహనం వహించాలని చెప్పింది. ప్రస్తుతం ఆకలి దప్పులకాంక్ష కల్లోలం చెలరేగుతున్నాయని గోపాల్ ఒక నివేదిక నిచ్చాడు. దీనంతటికీ కారణం పొరుగు నున్న అందేరనగర దేశమేనని గంగారామ్ ఇల్లగుద్దాడు

గంగారామ్ మీరా లిద్దరూ అదే అందేర్ నగరానికి వెళ్ళి అక్కడ రాజధానిలో దర్శించారు.

రెండు దేశాల్లోని ప్రజల దృష్టిని వక్కదోవ పట్టించాలంటే మనం యుద్ధం చేసుకోవాలని ప్రతిపాదించాడు గంగారామ్ రాజధాని ఒప్పుకున్నారు

కిరాయి దళాలు సిద్ధమయ్యాయి ఇక యుద్ధం అని వార్తాంతంటూ పలికినలుమందు గంగారామ్ పెదవి దాటి యుద్ధం ప్రకటించింది జనగణ దేశంమీద అంధేర్ నగర్ దాడి చేసిందని మంత్రిమండలికి అధ్యక్షులవారు తెలిపారు మాతృభూమి కోసం సకల త్యాగాలకూ సిద్ధంగుండండి పిలుపిచ్చారు అధ్యక్షుడు వెర్రి జనతా సైనికుల కోసం రక్తదానం చేసింది

ఇప్పుడు మీరామండి గోపాల్ వేడుపడిపోయాడు రాజకీయాల్లో రాజధానిమీద మీరాకి నమ్మకం లేదు అధ్యక్షుడి అవిశ్వాసతీర్మానం తెచ్చి వేలాన్ని కిక్షిందాలని మంత్రిమండలిలో పిరిస్థాయుధుడు మెహతాకి గోపాల్ విజ్ఞప్తిచేశాడు గోపాల్, మెహతాకి సంధానకర్త చేశారు రిపోర్టర్‌ను అధ్యక్షులూ దేశపాండే ఎన్నారు, ఒక పక్క మంత్రిమండలి తన్నుల్లో ఉండగా అధ్యక్షుడు దేశపాండే కలిసి హడావుడిగా సత్యాన్ని కొనేస్తున్నారు కొందర్ని రాయబారులుగా బేర్పాటుచేస్తున్నారు మరి కొందరికి దిగుమతి లైసెన్సు లిస్తున్నారు మెహతా కూడా డబ్బు కావాలనేవారికి గోపాల్ వివేరాలిస్తోయాడు. అధ్యక్షుడితో చేతులు కలిపాడు మెహతాకి

ఇదే అదనుగా చూసిన వనుపునద్ద పార్టీ నాయకుడు ప్యారేలాల్ మంత్రి మండలిలో ఓటింగ్ జరగాలని పట్టుబట్టాడు అంతా సంచలనం సర్దుకుంటే పిచ్చుంటాయి. చెప్పులు విసురుకున్నారు. పెద్ద పెట్టి కొట్టుకున్నారు. ముష్టి యుద్ధాలు. ఛీ అంటే ఛీ! తాలాంటే తా.

అరికాలి మాడు నషాళాని కంటేసి గోపాల్ అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అధ్యక్షుడి కనుసైగ నందుకొన్న దేశపాండే గోపాలు వెంటనుకి అరిస్తే జాగీ చేశాడు గోపాలి మృతికి అధ్యక్షుడు అంతులేని సంతాపం ప్రకటించాడు. మీరాకి దిగ్భ్రాంతి.

దిల్లా, గరీబ్‌దాస్, వ్యగర్ల దన్నుతో దేశపాండే కొత్త సిద్ధాంతాలు పెడుతున్నాడు. ఆహార ధాన్యాల వాణిజ్యం స్వాదీనాన్ని ఉపసంహరించారు

ప్రభుత్వం అంటే వ్యాపారస్తులుకాదు మరి లైసెన్సులేవు కంట్రోళ్ళు లేవు. పన్నులని సహించేలేదు పార్టీని, ప్రభుత్వాన్ని పటిష్టం చేయడానికి "గంగారామ్ బ్రిగేడ్స్" నిర్మించారు. ఎవడో కొత్త ఆఫీసరుగాడొచ్చి మమ్మల్ని జైల్లో పెడతాడంటున్నాడు మాగాలా అని దిల్లా వ్యగ్గరూ వచ్చి పిర్యాదు చేశారు. అబ్బే అలాటి ఆఫీసర్లందరినీ తిసేసారిప్పుడు సన్నాడు గంగారామ్.

జనతాకు కడుపు కాలిపోతోంది ఆమె వీధిన పడింది అమెను తరిమేస్తుంటే చేశారు తెచ్చి దేశపాండేకి అప్పగించారు జనతను దేశపాండే చెరబడ్డాడు.

ఎం చేశావని అడిగాడు గంగారామ్ ఇంతకాలం మీరూ మీ ప్రభుత్వమూ చేస్తున్న పనే చేశానన్నాడు దేశపాండే.

జనతా తిరిగిపోనుకుంది.

మీరా తిరుగుబాటు చేసింది. మంత్రి మండలి అత్యవసర సమావేశం ఏర్పరిచాంది. గంగారామ్ గుట్టు రట్టు చేస్తాంది ఈ లోగా మీరాని గంగారామ్ హత్యచేశాడు. మీరా గూఢచారి ఆనవీతిపరులూ, విద్రోహ అని మంత్రి మండలికి చెప్పాడు.

ఆ తర్వాత జనగణదేశపు యావత్తేవ అధ్యక్షుడిగా గంగారామ్ ఉండాలని దేశపాండే ప్రతిపాదించాడు మంత్రి మండలి ఆమోదించింది.

వీధి గాయకుడు, సర్కస్ జనగణ దేశం వదలివెళ్ళాడు.

ఇందిరాగాంధీ విగ్రహం తయారీకి 15 వేల డాలర్ల విదేశీమారకం

గత ప్రభుత్వ అనుమతిరద్దు : లోక్‌సభలో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, జులై 16

శ్రీమతి ఇందిరాగాంధీ కంచు విగ్రహం తయారీకి ఒక విదేశీ సంస్థకి 15 వేల డాలర్ల విదుపులకు గతంలో ఆర్థికమంత్రిత్వశాఖ యిచ్చిన అనుమతిని ఉపసంహరించుకొనడం జరుగుతుందని ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న లోక్‌సభలో ప్రకటించారు

విగ్రహం తయారీకి ఆర్డర్ చేసినా చేయకపోయినప్పటికీ విదేశీ మారక ద్రవ్యం విడుదలకు అనుమతిని ఉపసంహరించుకొనడం జరుగుతుందని ఆయన అన్నారు

విదుపులకు అంగీకరించిన విదేశీ మారక ద్రవ్యం విడుదలకు ఎ.ఐ.సి.సి. కేంద్ర ప్రధాన కమిటీవుండి దరఖాస్తులు వస్తే గతంలో చేసిన వాగ్దానాన్ని గౌరవించడం జరుగుతుందన్న అర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం పటేల్ ప్రకటనపట్ల జనతా, మార్క్సిస్టు సభ్యులు విరసన తెలుపుతేస్తుంటగా ప్రధాని మొరార్జీదేశాయ్ తోక్కం చేసుకొని ఈ ప్రకటన చేశారు.

విదేశాలనుండి విగ్రహాలు కొనుగోలుకు భవిష్యత్తులో విదేశీ మారక ద్రవ్యాన్ని విడుదల చేయడంగాని మంజూరు చేయడంగాని జరగదని శ్రీ కన్వర్ లాల్‌గుప్తా జనతాలకు శ్రీ మొరార్జీ హామీ యిచ్చారు

ప్రధాని ప్రకటనను "ధైర్యమైన నిర్ణయం"గా జనతాపార్టీ, దాని మిత్రపార్టీల సభ్యులు పేర్కొనగా శ్రీ మొరార్జీని అభినందించారు.

అంతకుముందు శ్రీ దాదు సాహెబ్ వడులేకర్ (వ్రజ్నకు ఆర్థిక మంత్రి శ్రీ పటేల్ సమాధానం యిస్తూ 30 వేలడాలర్ల వ్యయంతో శ్రీమతి ఇందిరా గాంధీ కంచు విగ్రహాల తయారీకి గాను అన్నారు.

ప్రముఖ ప్రఖ్యాతి గాంచిన శిల్పి శ్రీమతి ఇందిరా త్రివేదీతో ఎ.ఐ.సి.సి ఒక ఒప్పందం చేసుకొందని ఎ.ఐ.సి.సి కేంద్ర ప్రధాన కమిటీ ఆర్థిక మంత్రికి తెలిపిందని 30 వేల డాలర్లతో ఎ.ఐ.సి.సి. శిల్పిల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం 15 వేల డాలర్లను రూపాయలలో చెల్లించడం జరుగుతుంది. గనుక మిగిలిన 15 వేల డాలర్లను మాత్రమే విదుపుల చేయడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ అంగీకరించింది.

అయితే ఎ.ఐ.సి.సి. కేంద్ర ప్రధాన సంఘం నుండి విదేశీ మారకద్రవ్యం విడుదలకు అనుమతి లేకపోవడంతో బ్యాంకు ఆ విదేశీ మారకద్రవ్యాన్ని యింకా విడుదల చేయలేదు.

విగ్రహం తయారీకి కేంద్ర ప్రభుత్వం ఆర్డర్ చేయనందుకుగా అసలు ఆర్డర్ చేశారో లేదో, విగ్రహం తయారీ పనివారు యిందో లేదో తనకు తెలియదని మంత్రి శ్రీ పటేల్ చెప్పారు.

ఎ.ఐ.సి.సి నుండి దరఖాస్తు వస్తే డబ్బు విడుదల చేస్తామా అన్న శ్రీ పటేల్ కరీ ప్రశ్నకు మంత్రి అనుకూలంగా సమాధానమిచ్చారు.

ఆర్థిక మంత్రి ప్రకటనపట్ల శ్రీ నమ్ రేందుకందు విరసన తెలియజేస్తూ వ్యక్తిగత వ్యయాన్ని నివారించేందుకు జనతాపార్టీ కట్టుబడి వుండగా యిలాంటి "ఉపయోగం లేని వనుకు" విదేశీ మారక ద్రవ్యాన్ని విడుదల చేయాలన్న నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు.

ఇపుడు వారు తమ అరిజా కివర్తి సినీ స్టూడియోస్ పేరుపై "సతీ సావిత్రి" చిత్రాన్ని తీస్తుపన్ కథరూపొందిస్తున్నారు. మన కందరికీ పరిచయమయిన యీ సావిత్రి కథను యింత భారీ ఎత్తున "టెన్ కమాండ్‌మెంట్స్" తీసిన నిర్మించడంలో వారు చేస్తున్న కృషి అపారం — అనన్య సాధ్యం. సావిత్రి ఎవరు... ఆమె జన్మ రహస్యం ఏమిటి...దీనిపై నిర్మాత తన రచయిత ఆచార్య అత్రేయతో ఏడు సంవత్సరాలుగా చేసిన పరిశోధన ఫలితమే 'ఈ సతీ సావిత్రి'.

మరణం పుట్టినప్పుడే నీడలా వెన్నంటి వస్తుంది, "మృత్యువు"...దానిని జయించడానికి అనాది నుంచీ మానవుడు ప్రయత్నిస్తూనే వస్తున్నాడు.దాపును తప్పించుకోవడం ఎవరి తరం కాదని యమధర్మరాజు వాదన - జానే దానికి నియంతనంటాడు— అసలు 'దావు' అంటే ఏమిటి. ఈ దావును తప్పించునే శక్తి ఎవరికీ నిజంగా లేదా? ఈ ప్రశ్నకు జవాబే "సతీ సావిత్రి"చిత్రం సాధన వలన అది సాధ్యంకాగలదని ఋజువు చేసిన సతీమణి తల్లి "సతీ సావిత్రి" కథనమే యీ అపురూప వర్ణ చిత్రం.

శ్రీ నందమూరి తారకరామారావు యీ చిత్రంలో యమధర్మరాజుగా రూపరేఖా విలాసాలతోబాటు సాటిలేని హావభావ ప్రకటనతో తనకు తానే దీటైనవాడని మరోసారి ఋజువు చేసుకోబోతున్నాడు.

యముని భార్య విజయగా 'జమున', నారదుడుగా కాంతారావు, చిత్రగుప్తుడుగా అల్లు రామలింగయ్య, అరుంధతిగా కాంచన, దేవిగా కె.ఆర్. విజయ, విష్ణుపుగానాగరాజు, అక్కినేగా సుధ, బ్రహ్మగా మిక్కిలినేని, సరస్వతిగా మమతనటిస్తున్నారు.

"రాజు-పేద", చెంచులక్ష్మి, భీష్మ వంటి చిత్రాల నెన్నిటినో రూపొందించిన శ్రీ బి. ఎ. సుబ్బారావు దీని దర్శకులు.

పెండ్యాల సంగీతం, ప్రసాద్ బాయ రవికాంత్ ట్రిక్ ఫొటోగ్రఫీ, గోఖలే కళ, వంశీ మాటలు, ఆత్రేయ మాటలు పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి, పద్యాలు. 2 పాటలు, 6 పద్యాలు, 2 శ్లోకాలు, దేవీ దండకం, యింతవరకూ రికార్డు చేయబడ్డాయి, యమధర్మాడు, మేపు మండలం, కుమ్మ ఎక్షత, నిధిబాంధవారి మండలాలు, దూత, ప్రేత పిశాచ లోకాలను సూర్యమండలం, త్రివిధనరక లోకాలు. వైతరణి, యమధర్మాడులతో హాటింగ్ పూర్తయింది. దేవీ విశ్వరూప సాక్షాత్కారం, సతీ సావిత్రికి దీవెనలు. కామధేనువు, మహిషానికి అతి ప్రీకరయుద్ధం యివన్నీ ప్రేక్షకుల నాశ్చర్య చకితులను చేసే రీతిగా హాలీవుడ్ చిత్రాల స్థాయికి మించి చిత్రీకరించాడు, ప్రసాద్ రవిశాంత్ ధ్వనం.

తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ నూతన కార్య నిర్వాహక వర్గం

తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ కిర్తియు వార్షిక సర్వసభ్య సమావేశం జూన్ 26న జరిగిన సందర్భంగా నూతన కార్య వర్గం ఎన్నుకోబడింది.

శ్రీ డి. వి. ఎస్. రాజు అధ్యక్షులుగా, శ్రీ యు. విశ్వేశ్వరరావు, శ్రీ ఎం. ఎస్. రెడ్డి ఉపాధ్యక్షులుగా, శ్రీ జి. హనుమంతరావు శ్రీ ఎ. పూర్ణచంద్రరావు గౌరవ కార్యదర్శులుగా, శ్రీ కె. రాఘవ గౌరవ కోశాధికారిగా, శ్రీయుతులు బి విజయలక్ష్మి, ఎ. వి. సుబ్బారావు, డి రామానాయుడు, ఎ. ఇందిరికాక్షయ్య, కె. భక్తి, టి. క్రాంతి కుమార్, ఎం. దాసయ్య, వై. వి. రావు, బి. ఉమామహేశ్వరం కార్యవర్గ సభ్యులుగా, శ్రీయుతులు బి. నాగిరెడ్డి, ఎన్. ఎస్. సహకా, పి. పుల్లయ్య, డి. మధుసూదన రావు, వి. బి రాజేంద్రప్రసాద్, ఎన్. త్రివిక్రమరావు ప్రత్యేక ఆహ్వానితులుగా ఎన్నుకోబడ్డారు.

— వీ రా

'నిజం' లో లక్ష్మీదేవి, గణేశ్వరరావు, జె. యస్. శర్మ

'ఎన్నదులేని రాముడు'లో దినేష్, దేవీ ఇందిర, భారతి, బి.వి. రాధ ప్రభృతులు

గాంధీహత్యపై జనతా కొత్తవాదం

జూన్ 30 వ తేదీన బీహార్‌శాసనసభలో కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ భోలాసింగ్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ హత్యకు కారణమైన ఆర్. ఎస్. ఎస్ ఇప్పుడు జనతాపార్టీలో ఒక భాగస్వామ్య పార్టీ అని వ్యాఖ్యానించగా రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కైలాసపతి మిశ్రా వల్లదాని ఆగ్రహం వ్యక్తం చేశాడు కాంగ్రెస్ సభ్యుడు తన ఆరోపణను నిరూపించనట్లయితే నా నిరూపించాలి లేదా రాజీనామా చేయాలి అంటూ ఆగ్రహోద్వేగుడయ్యాడు.

తాను జనసంఘ్ సభ్యుడినని. ఆర్. ఎస్. ఎస్.తో తనకు సంబంధంవున్నదని చేసిన విమర్శకూడా కేవలం విరాధాపైందన్నాడు.

ఆ రుసను ఈ సందర్భంగా జనతా బెంగీల్లోని ప్రైవేట్ సభ్యులేకాక సాక్షాత్తూ ముఖ్యమంత్రి కర్పూరీ ఠాకూర్ కూడా జనసంఘ్ ముఖ్యమంత్రి శ్రీ ఠాకూర్ తోత్యంచేసుకుంటూ సభ్యులు నిరాధారమైన ఆరోపణలు చేయకూడదని పలికారిచ్చారు.

ఆయన గాంధీ హత్యకేసు తీర్పుపాఠాన్ని [అసలు ఆకేసు తీర్పు నదివారా అన్నదిసందేహం?] ప్రస్తావిస్తూ అందులో 'గాంధీహత్యకు సహకారంగా ఆర్. ఎస్. ఎస్. కు చెందినవాడు కూడాన్నారన్నాడు.

గాంధీజీ హత్యచేయబడ్డాడు. ఆ వాస్తవంపైనా, ఆ నేరంపైనా వివాదమే లేదుకదా. అయితే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి ఇద్దరూ మరచిపోయినట్లుంది.

ఆర్థికమంత్రి మిశ్రా అలా తిరస్కరించడానంటే అందులో ఆశ్చర్యమేమీ లేదు. ఎందుకంటే జనతా పార్టీలోని జనసంఘ్ ఆర్. ఎస్. ఎస్. కు చెందిన వీరాధివీరులు ఇటీవల రాజకీయ కారణాలదృష్ట్యానైతేనేమి మరే కారణాలవల్లనైతేనేమి గాంధీజీని "జాతిపిత" అని పిలుస్తున్నారు ఇంతలో ఎంతమార్పు! కొన్నాళ్ళక్రితం ఈ వీరులు 'జాతిపిత'ను జాతంగా పరిగణించేవారు.

ఇంతేకాదు ఇటీవల వీరు గాంధీజీ పేరుపై వ్రతిన తీసుకోడానికి గాంధీ సమాధివద్దకూడా గుమికూడారు.

ఏది ఏమైనా, చారిత్రక సత్యాన్నికాదని. తాను ఒకప్పుడు ఏ ఉద్యమానికి చెందినవాడో ఆ ఉద్యమంయొక్క ఉత్తమ సాంప్రదాయాలను కాదని ముఖ్యమంత్రి ఠాకూర్ తన సహచరుని అదుకోడానికి ముందుకు రావలసిన అవసరం వచ్చిందా అని!

గాంధీ హత్యవల్ల సోషలిస్టులు 'గరంగా' ఏవిధంగా ప్రతిస్పందించిందీ, ఆ నేరంగురించి వారుచేస్తున్న వ్యాఖ్యలగురించి అందరికీ తెలుసు, అసలు విషయమేమిటంటే — ప్రధాని మొరార్జీదేశాయిగారి ఆత్మకథ (నా జీవితకథ ను తదవడానికి ముఖ్యమంత్రికీ, ఆర్థిక మంత్రికీ ఇద్దరికూపానం వ్యవధిచిక్కలేదు

ఆయన తన ఆత్మకథలో "గాంధీహత్య" అన్న అధ్యాయంలో ఈ క్రింది విధంగా అన్నాడు, [అయిన అప్పుడు బొంబాయి హోంమంత్రి కాబట్టి ఆయన కా విషయం బాగా తెలిసేవుంటుంది కదామరి]

"హత్యకు కారణభూతమైన వ్యక్తి నాథూరామ్ గాడ్సే. ఆయన పూనాలో రాష్ట్రీయస్వయంసేవక్ సంఘ్ కార్యకర్తగానూ, ఒక పత్రిక సంపాదకుడుగానూ వ్యవహరించినవాడు".

శ్రీ మొరార్జీ 1966 పాంతంలో తన ఆత్మ కథారచన ప్రారంభించాడు, కాబట్టి ఆ కేసు తీర్పుపై విషయంగాని, ఆ నేరానికి సంబంధించిన ఇతర విషయాలు కానీ ఆయనకు తెలిసివుండవని అనుకోలేంకదా.

నేనూ - నా ప్రజలు!

— దావూద్ ప్రసాద్

పిరికితనం ఆవహించినచోట
మానవత్వం రూపుమాసినచోట
అజ్ఞానం గర్వంగా శిరసెత్తినచోట
నియంతృత్వం స్వైరవిహారం చేసినచోట

నేను —
శత సహస్ర రవి కిరణాంశువులతో
సుందర మరంద మకరంద వీచికలతో
వియత్తలంనుండి మెరసిన విద్యుల్లతలా
బ్రతుకు క్షుధాగ్ని గర్భాన ప్రభవించిన లావాలా
ఘోరకలి నడిసంద్రాన లేచిన కెరటంలా
పాతఃకాల శుభోదయాన మ్రోగిన జయభేరిలా
యంత్ర భూతముల కోరలుతోమే శ్రామికునిలా
నేను—
ఎక్కడ నా ప్రజలు నిర్వీర్యమైపోయెదరో
ఎక్కడ నా ప్రజలు మూగపోయెదరో
ఎక్కడ నా ప్రజలు చీకటి పాలయ్యెదరో
ఎక్కడ నా ప్రజలు ఆకలితో అలమటి తురో
అక్కడ నేను—
నా గేయాల కత్తులతో చైతన్యం గుండెలు కోస్తాను
నా భావాల సమిధలతో మంటలు మండిస్తాను
శతధా విభిన్నమైనగుండెల్లో వెలుగు డింపులు మోగిస్తాను
కాలం కటిక చీకటి నుదుటిపై వెలుగు గీతలు గీస్తాను !!

చీమనురక్షించినగొల్లభామ

అనగనగా ఒక అడవిలో ఒక చీమ, గొల్లభామ వుండేవి ఆ రెండూ మంచి స్నేహితులు ఒకోజు చీకటిరు బయట దేరాయి దారిలో ఒక చిన్న పిల్లకాలువ కనిపించింది

"నేను అవతలి గట్టుకు గెంతుతాను, నువ్వూ గెంతుతావా?" అంది గొల్లభామ

అలాగే అంది చీమ కాని వారం చీమ దూకలేక పోయింది గొల్లభామ దూకేసింది చీమ మా తం నీళ్ళలో ప్రవాహానికి కొట్టుకు పోతూంది. నీళ్ళ మధ్యలో వున్న చిన్న రాయిమీద చీమ పాకి ఎటూ దిక్కు తోచక అలా వుండిపోయింది. అటూ నీళ్ళలేదు యిటూ నాలేదు ఇంతలో గొల్లభామ చీమను అక్కడే వుండమని చెప్పి చీమను బయటకు లాగటానికి ఎమయినా పొరనం దొరుకుతుందా అని వెతుకుతూ బయట దేరింది.

దారిలో ఒక అడివి వంది ఎదురైంది దాని వంటి నిండా పొడుగాటి వెంట్రుకలు వున్నాయి గొల్లభామ దాని దగ్గరకు వెళ్ళి "ఓ వందీ! కాలవలో నా మిత్రుడు కొట్టుకు పోతున్నాడు. రక్షించటానికి తోడు కావాలి నీ వెంట్రుకలు కొన్ని యివ్వు. వాటిని

కాడులా పేని నా మిత్రుడ్ని రక్షించుకొంటాను" అంది.

"అలాగే నాకేం అభ్యంతరంలేదు. నువ్వు నాకు ఓ నాలుగు ఓక్ చెట్టు కాయలు తెచ్చి పెడితే" అని షరతు పెట్టింది వంది.

గొల్లభామ గెంతుకుంటూ ఓక్ చెట్టు వద్దకు వెళ్ళి "ఓకి చెట్టు మామా నాకు నాలుగు కాయలు యివ్వవా, యిస్తే అవి తీసుకు వెళ్ళి వందికి యిస్తాను. అప్పుడు వంది వెంట్రుకలు యిస్తుంది. వాటిని పేని నా మిత్రుడ్ని రక్షించుకొంటాను" అంది.

"నా చెట్టుమీద ఒక కాకి గూడు పెట్టింది అన్నమాటా కావు కావు మంటూ చెవుల్లో రొద పెట్టేస్తోంది. దాన్ని యిక్కడి నుంచి తరిమేయి, అప్పుడు నీకు నాలుగేం కర్మ బోడ్డుకాయలు ఇస్తాను" అంది చెట్టు.

"కాకిబావా, కాకిబావా, యీ చెట్టు వదిలి పెట్టి యింకోచోటికి వెళ్ళకూ. నువ్వు వెడితే నాకు యీ ఓక్ చెట్టు కొన్ని కాయలు యిస్తుంది" అని గొల్లభామ కాకిని ప్రాధేయపడింది.

"అలాగా, అయితే ఒక కోడిగుడ్డు పట్టుకువచ్చి నాకియ్యి. అప్పుడు యింకో చోటికి పోతాను" అంది కాకి.

పాపం గొల్లభామ గెంతుకుంటూ కోడి దగ్గరకు వెళ్ళి "అత్తా. నాకు ఒక గుడ్డు యివ్వవా. దాన్ని తీసుకువెళ్ళి కాకికిస్తాను అని కోరింది.

"తినడానికి వడ్లగింజలు పట్టాగి, అప్పుడు ఇస్తాను" అంది కోడి,

అప్పుడు గొల్లభామ చేను దగ్గరకు వెళ్ళి "చేను మామా, చేను మామా, నాకు కొంచెం వడ్లు యివ్వవా, అవి తీసుకువెళ్ళి కోడికి యిస్తాను" అంది,

"ఒక ఎలుక నా వంటంతా నాశనం చేస్తూంది. దానిక్కడినుంచి తరిమేయి అప్పుడు యిస్తాను" అంది చేను.

ఎలుక దగ్గరకు వెళ్ళి "అన్నా యీచేను వదలిపెట్టి ఎక్కడికైనా వెళ్ళిపో. అప్పుడు నాకు చేసుకొంటే ధాన్యంయిస్తుంది"అంది

"నన్ను వెంటబడి తరమద్దు అని పిల్లికి చెప్పు అప్పుడు యింకోచోటికి పోతా" అంది ఎలుక.

పిల్లిదగ్గరకు వెళ్ళి ఎలుక వెంట పడవద్దని బతిమాలింది గొల్లభామ.

"నాకు కొంచెం తాగడానికి పాలున్నట్లయితే అప్పుడు ఆ ఎలుకని ఏం చెయ్యను" అని పిల్లి హామీ యిచ్చింది.

ఆవు దగ్గరకు వెళ్ళి "అవూ అవూ ఒక్కగ్లాసుపాలు యివ్వవా. వాటిని తీసుకువెళ్ళి పిల్లికి యివ్వాలి" అంది గొల్లభామ

"తినటానికి కొంచెం గడ్డి యిస్తే అలాగే యిస్తాను" అంది ఆవు

అప్పుడు గొల్లభామ కొంచెం గడ్డి దొరుకు వచ్చి ఆవుకు యిచ్చింది అప్పుడు ఆవుపాలు యిచ్చింది ఆ పాలు తీసుకు వెళ్ళి పిల్లికి యిస్తే వాటిని తాగి పిల్లి ఎలుకను వెంటతరమడం మానేసింది అప్పుడు ఎలుక చేను వదిలిపెట్టి మరో చోటికు వెళ్ళిపోయింది. అప్పుడు చేను వరి కంకులు యిచ్చింది వాటిని తీసుకువెళ్ళి కోడికి యిచ్చింది. అప్పుడు కోడి ఒక గుడ్డుపెట్టి గొల్లభామకిచ్చింది గొల్లభామను ఆ గుడ్డును తీసుకు వెళ్ళి కాకికి యిచ్చింది కాకిదాన్ని పుల్లగా తిని కావుకావు మంటూ ఎక్కడికో ఎగిరిపోయింది. అప్పుడు ఓక్ చెట్టుకాయలు రాల్చింది. గొల్లభామ ఆ కాయల్ని తీసుకెళ్ళి వందికి యిచ్చింది అప్పుడు వంది తన తల మీదనున్న వెంట్రుకలు తీసి గొల్లభామకు యిచ్చింది,

అప్పుడు గొల్లభామ ఆ వెంట్రుకల్ని తాడులాపేసి కాలువ దగ్గరకు తీసుకువెళ్ళి చీమ దగ్గరగా విసిరితే, చీమ ఆ తాడును పట్టుకుని దానిమీదనుంచి ప్రాకుతూ యివతల గట్టుమీదకు వచ్చేసింది.

ఆ విధంగా గొల్లభామ చీమను రక్షించింది.

రష్యన్ భాషనుండి
స్వేచ్ఛానువాదం : వసంత.

నవభారతం

బాధపడే వారుండని
భరతావని సృష్టిద్దాం!
అట్టడుగునపడి కృశియించే
అన్నలార-లేవండోయ్!!
బండెడు చాకిరిచేస్తూ
బరువుగ బ్రతుకీడుస్తూ!
నడుంవంచి పనిచేసే;
కూలోడా...

బాధపడేవారుండరి...
తరతరాల చాకిరితో
తరగనప్పు కుప్పలతో!
బ్రతుకంతా బానిసవై;
బాధపడే పేదోడా..

బాధపడే వారు డ[illegible]
చింకిపాత చుట్టుకుంటు
చెట్లనీడ పడిపుంటూ!
ఆకలితో కుమిలిపోవు[illegible]
అడు[illegible]

బాధపడే వారు[illegible]
చాకిరీకి తగిన ఫలం
చేతికి సరిగా అందక!
బ్రతుకంతా సతమత[illegible]
చితికిన ఓ శ్రామికుడా..

బాధపడే వారుండని...
చెమటంతా ధారవోసి
చేలు దున్ని, పంటంతా
భూస్వాముల కప్పగించు
భూమిలేని రైతన్నా

బాధపడే వారు డని...
మధ్యతరగ తుద్యోగీ
మథనపడే మేధావీ
ఆర్థిక సమతను జాతికి
అంది చగ రండయ్యా!

బాధపడే వారుండ[illegible]

—ముర్రాది

కూచిపూడి నాట్యంలో జీవిస్తున్న శ్రీ కోరాడ

తెలుగు తనం ఉట్టిపడే కూచిపూడి నాట్యానికి ప్రపంచంగా అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన వారు, ఆ నాట్య ప్రక్రియను ప్రపంచ సాంస్కృతిక చరిత్రలో ఒక విశిష్టస్థానం సంపాయించి పెట్టిన వారు నాట్యాచార్య శ్రీ కోరాడ నరసింహారావుగారు.

ఆయన కూచిపూడి నృత్య కళాకారుల కుటుంబంలో పుట్టారు. కీ. శే. వేదాంతం లక్ష్మీనారాయణశాస్త్రి, శ్రీ సి. ఆర్. ఆచార్యులచద్ద ఆయన కూచిపూడి నాట్యం అభ్యసించారు.

విశ్వ విఖ్యాత నృత్య కళాకారిణులైన శ్రీమతి ఇంద్రాణి రెహ్మాన్, శ్రీమతి రీతా భదర్జీ కుమారి యామిని కృష్ణమూర్తి, కుమారి సుధా దారైస్వామి, జయశ్రీ, అతాదేవి, శ్రీ గోపీకృష్ణ ప్రభృతులు శ్రీకోరాడవద్ద నాట్యం నేర్చుకున్నారు. మరుగున పడుతున్న కూచిపూడి నాట్యప్రక్రియకు అంతర్జాతీయ గుర్తింపు లభింపచేసింది ఈయనే.

1960లో పారిస్‌లో జరిగిన సాంస్కృతికాల ఆధ్వర్యాన జరిగిన నృత్యపోటీలలో పాల్గొని ఉత్తమ పురుష నర్తక బహుమతి గెల్చుకుని భారత దేశ విశేష కీర్తి తెచ్చారు. ఈ పోటీలలో 36 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకోరాడ కూచిపూడి నాట్యకళకు అధునిక సాంకేతిక విలువలను మేళవించారు. కూచిపూడి నృత్యంలో తనదైన బాణీని పృష్ఠించుకుని ఈ నృత్య ప్రక్రియకు బహుళ ప్రాచుర్యం సాధించిన ఘనత ఈయనదే.

ఈయన ఫ్రాన్స్, ఇటలీ, స్విట్జర్లాండ్, అమెరికా, ఇంగ్లాండ్, కెనడా, క్యూబాలలో తన కళా వైదుష్యాన్ని పలుమార్లు ప్రదర్శించి మన్ననలు పొందారు. శ్రీయుతులు రాజేంద్ర ప్రసాద్, రాధాకృష్ణన్, నెహ్రూ, కెన్నెడీ జాన్సన్ వగైరా అంతర్జాతీయ నాయకుల కోసం యీయన ప్రత్యేక ప్రదర్శన లిచ్చారు.

1956 లో అఖిలభారత ప్రజానాట్య

కోన ప్రభాకరశాస్త్రి

మందరి ఉత్సవాల సందర్భంగా డాక్టర్ గుడికిపాటి రాజారావు నేతృత్వంలో శ్రీ కోరాడ బృందాలు పారిగా కూచిపూడి నాట్యం ప్రదర్శించారు.

దేశ రక్షణ నిధులకుగాను దేశమంతా తిరిగి ప్రదర్శనలిస్తూ డు. 16 లక్షలు సేకరించారు. నేపా, లడాక్ ప్రాంతాలలో మన సైనికులకు వినోదం కల్పించడానికి రెండుసార్లు ప్రదర్శనలిచ్చారు. తన పాదాలను అచ్చితంగా కదిలించగల లాఘవం, అనుకున్న భావాన్ని స్పష్టంగా వ్యక్తం చేయగల అభినయ శక్తి ఈయనకున్నాయి నృత్యంలోనే జీవిస్తూ, నృత్య కళలో ఇంకా ఉన్నతోన్నత ప్రమాణాలు అందుకోడానికి అహర్నిశలూ తపస్సు చేస్తున్న ఈ కళాకారుని వర్తమాన నృత్య కళాకారులు ఒరవడిగా పెట్టుకోవాలి.

హిరణ్యకశిపునిగా శ్రీ కోరాడ

జనతాపార్టీ సభలో ముష్టియుద్ధం

—శ్రీ సేనపై దూషణలతో గందరగోళం

కలకత్తా, జులై 16

రాష్ట్ర జనతాపార్టీ వైర్మన్ శ్రీ పి. సి. సేన్ ప్రత్యర్థులు నిన్న రాత్రి ఏర్పాటుచేసిన జనతాపార్టీ కార్యకర్తల సమావేశంలో ముష్టియుద్ధం; కుర్చీలకో దారులు సాగింతో తీవ్రగందరగోళం ఏర్పడింది.

తదనంతరం మాజీ మంత్రి డాక్టర్ ఎస్. దాసగుప్తా అధ్యక్షతన జరిగిన సమావేశం "గూండాయిజాన్ని" ఖండించింది. శ్రీపి. సి. సేన్, ఆయన తొత్తులను వ్రస్తావిస్తూ, రాష్ట్ర కమిటీని పునర్వ్యవస్థీకరించాలని శ్రీ విమల్ మైత్రా ప్రతిపాదించిన తీర్మానాన్ని ఒక వర్గ జనతానాయకులు గందరగోళం ప్రారంభమైందని "పి. సి. సేన్ జిందాబాద్" అనే నినాదాలతో వక్తను ఎదుర్కొన్నారు. ప్రవేశ తీర్మానం ఆమోదించబడిందని తరువాత ప్రకటించారు.

టెక్స్‌టైల్ టోర్నమెంటు విజేతలకు బహుమతి ప్రదానం

కాళహస్తిలో

కాళహస్తి, జులై 16

టెక్నిక్ క్లబ్ 3 వ వార్షిక చెన్నపట్టోర్నమెంట్సు యీనెల 3 మంది యిక్కడ జరిగాయి.

పుడుమల సింగిల్స్‌లో బెంగుళూరుకు చెందిన పి. ఆర్. ప్రియదర్శికి ప్రథమ బహుమతి, కళకత్తాకు చెందిన హెచ్. యల్ దాసుకు ద్వితీయ బహుమతి లభించాయి.

డబుల్స్‌లో వి. బాల సుబ్రహ్మణ్యం (మద్రాసు), పి. ఆర్. ప్రియదర్శి (బెంగుళూరు) లకు ప్రథమ బహుమతి హెచ్. యల్. దాసు (కలకత్తా), యం. యన్. మిశ్రా (హైద్రాబాదు)లకు ద్వితీయ బహుమతి లభించాయి.

జూనియర్ సింగిల్స్‌లో మైసూరుకు చెందిన రమేష్‌కు ప్రథమ బహుమతి, మద్రాసుకు చెందిన హుస్సేన్‌కు ద్వితీయ బహుమతులభించాయి.

ఈ సందర్భంగా జరిగిన బహుమతిప్రదానోత్సవానికి శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్-చాన్సలర్ శ్రీ కె. సచ్చిదానంద మూర్తి అధ్యక్షత వహించారు. క్లబ్బు అధ్యక్షులు డాక్టర్ ఏ. వెంకట్రామయ్య స్వాగతం పలికారు.

కార్యదర్శి శ్రీ డి. మీరయ్య నివేదికను సమర్పిస్తూ, ఈ పోటీలలో మన రాష్ట్రంతో సహా సర్వమన బెంగాల్, తమిళనాడు, కర్నాటకలో పాల్గొన్నాయని తెలిపారు.

[illegible] శ్రీ మాట్లాడుతూ, కోకో స్టిలారేడ్ ప్రాంతంలో ఇంత వ్యయప్రయాసతో టోర్నమెంటును నిర్వహించినందుకు క్లబ్బు సభ్యులను అభినందించారు.

హైదరాబాద్‌లోని ఎ. పి. యస్. ఎ. కేంద్ర ప్రతిభిని శ్రీ రాజా నర్సింహారావు గెలుపొందిన వారికి బంగారు, వెండి పతకాలను, బహుమతులను పంచిపెట్టారు.

ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ. వెంకటాచారి వందన సమర్పణ చేశారు.

ఫెర్నాండెజ్ వెల్లడి

(1 వ పేజీ తరువాయి)

పరస్పర విరుద్ధమయినవి కావని చెప్పారు. నిమెంటు ఫ్యాక్టరీలను స్థాపించడానికి ప్రైవేట్ వ్యక్తులు ఎవరయినా ముందుకువస్తే తాము ప్రోత్సహిస్తామన్నారు. దేశంలో సిమెంట్ కొరతను తీర్చటానికి యిది ఒక్కటే మార్గమన్నారు.

ప్రైవేట్ రంగంలో సిమెంట్ ఫ్యాక్టరీల స్థాపనను అంగీకరించడం అంటే గుత్త పెట్టుబడిదారుల పెడగుళాలను పోత్సహించడం, గుత్తపెట్టుబడుల నిరోధక చట్టానికి నీళ్ళు వదలడం కాదా యని విలేకరులు ప్రశ్నించారు.

"గుత్త పెట్టుబడిదారుల అక్రమాలు కొంత వరకు పెరగడం అనివార్యం. పెడగుడదా లేకపోతే ఫ్యాక్టరీలు మూతబడుతాయి, మూతబడిన ఫ్యాక్టరీలు మాకు అవసరంలేదు నిర్లాభ కారాలు ఆస్తులు గతంలోలాగే వుంటాయంటే ఎలా సాధ్యపడుతుంది" అని కార్మిక నాయకుడు శ్రీ ఫెర్నాండెజ్ జవాబిచ్చారు.

గుత్తపెట్టుబడిదారుల నిరోధక చట్టాన్ని రద్దు చేయబోవన్నారు.

వర్కింగ్ జర్నలిస్టుల కార్మిక భద్రతకు చట్టబద్ధంచేసే దానికి జనతాపార్టీ నాయకులు ప్రభుత్వమే తిరిగి యజమాన్యం చేపట్టింది మధ్య దర్శనీయ అంశంగా చేయటం ఎంతవరకు సహేతుకమని ప్రశ్నించగా విలేకరి ప్రశ్నించారు చట్టబద్ధం అయినప్పటికీ కోర్టులకు విశ్వాసానికి అవకాశం వున్నదని ఆయన జవాబిచ్చారు.

విద్యుత్‌బోర్డు ఇంజనీర్లచే నిరసన కార్యక్రమం

నిజాంపట్టణం, జులై 15

తమ దీర్ఘకాల పనున్నటు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా విజాలవన్నం, శ్రీకాకుళం జిల్లాలోని మాచ్‌ఖండ్ జలవిద్యుత్ కేంద్రంలోని రాష్ట్ర విద్యుత్ బోర్డుకు చెందిన యింజనీర్లు నేడు నల్ల బ్యాడ్జీలు ధరించారు.

నల్లబ్యాడ్జీల నిరసన, వారంరోజులపాటు కొనసాగుతుందని సూపరింటెండెంటు ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్లు అసిస్టెంటు, జూనియర్ ఇంజనీర్లు దాదాపు 100 మంది ఈ నిరసన ఉద్యమంలో పాల్గొంటున్నారని వైర్‌లెస్ ద్రాంచి ఎ. ఏ. ఎస్. ఇ. బి. ఇంజనీర్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ జి. ఎల్. కాంతారావు తెలియచేశారు.

వేతనాలలో పున్న అవకతవకలను తొలగించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, గృహవసతి కల్పించాలని తదితర డిమాండ్లతో ముఖ్యమంత్రికి, విద్యుత్‌శాఖ మంత్రికి మెమోరాండం అందచేశారు.

బెంగుళూరు – బొంబాయి మధ్య మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

బెంగుళూరు, జులై 16

బెంగుళూరు నుండి మిరాజ్ వెళ్ళే మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్‌కు నిటి రైల్వేస్టేషన్‌లో స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీవిశ్వనాథన్‌నాయర్ పచ్చ జెండా ఊపింది. ప్రారంభోత్సవం చెయ్యడంతో బయలు దేరింది.

డిమాండ్

(1 వ పేజీ తరువాయి)

ప్రకటన చేస్తూ రాష్ట్రం మొత్తంపై దా, 6ర కోట్ల రెవిన్యూ వసూలుకుగాను ఇప్పటికి కేవలం రు, 8 కోట్లు మాత్రమే వసూలు అయ్యిందని చెప్పారు, గుంటూరు జిల్లాలో రు, 6 కోట్లకు కేవలం ఒక కోటి రూపాయలు మాత్రమే వసూలైందని, ఇంకా బదు కోట్లు కావాల్సి వుందన్నారు,

గుంటూరు కలెక్టర్ ముంది వారం రోజుల్లో మొత్తం ఎన్నుంచ్చి వసూలు పూర్తి చేయాలని లేదా సకారంలో ఎన్ను వసూలు చేయని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, కరణాలపై చర్యలను సూచించాల్సిందిగా గాని ఎల్లాంటి టెలిగ్రాం ఉత్తర్వులు వెళ్ళ లేదని శ్రీ నర్సారెడ్డి అన్నారు,

తుపాన్‌వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో శిస్తు రిమిషన్‌కు జనవరిలోనే ఉత్తర్వులు చేశామన్నారు. రిమిషన్ క్రిందికి వచ్చే మొత్తంపై శిస్తు బకాయిలు, అప్పులు, సెస్‌లు తదితర వసూళ్ళన్ని బాయిదా వేసే నట్లుకూడా ఉత్తర్వులు చేశామన్నారు అయితే పిటి క్రింద రావి భూములపై నే అప్పులు, శిస్తులు వసూలు చేస్తున్నామని మంత్రి అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు తోట్టం కల్పించుకుంటూ పన్నువారిని, చెల్లింపగల వారిని ఎగగొట్టమనిగాని, ప్రభుత్వానికి ఆదాయం లేకుండా పోవాలనిగాని తామెన్నడూ చెప్పబోమని, అయితే వందలు నష్టపోయిన పేద రైతుల విషయాలలో మాత్రం నిర్వందింద రావని అన్నారు, శ్రీ వంకా లేదు ఎదో అనబోతుండగా ముఖ్యమంత్రి తప్పేమని లేదు ఏదో వ్యాఖ్యానింపబోయారు;

శ్రీ వంకా : అప్పుడే ముఖ్యమంత్రిగారు గోదావరి జిల్లాలని గురించి ఏదో అనాలని చూస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మొంటె పంట, రెండో పంట పోయాయి. పశ్చిమ గోదావరిజిల్లాలో అరటి, పసుపు, చెరుకు పోయింది: పశ్చిమగోదావరి జంగారెడ్డి పెట్టే బాధ విపరీతంగాని బాధ సహించలేకపోయ్యా మీదట, ఒకసారి పంట పోతే మళ్ళీ మూడేండ్ల వరకు తట్టుకోలేరు.

వాగిరెడ్డి : మంత్రులు, ముఖ్యమంత్రులు తమ "పూర్వ జన్మ" జ్ఞానకాలను గుర్తు తెచ్చుకోవాలి, వారు కానవస్తుంటగా వుండే కాలంలో, క్రింది స్థాయిలో తహశీల్దారులు, కరణాలు, మున్సిఫ్‌లు ఎలా రైతులను బాధించేది గుర్తు తెచ్చుకోవాలి.

ముఖ్యమంత్రి: పూర్వజన్మ జ్ఞానకాలతోనే చెబుతున్నాము, పేదవాళ్ళంతా ముందే చెప్తున్నారు పన్నులాళ్ళు, భూస్వాములే తిప్పలుపెట్టేది ఏమైనా అకాయిలు వసూలు చేసే తీరుతాము.

శ్రీకృష్ణ: పేద రైతులమీద దౌర్జన్యాలు జరుగుతుంటే పరిశీలిస్తారా?

ముఖ్యమంత్రి: వందపోతే వంటి లిస్తాము.

వాగిరెడ్డి: తహశీల్దార్లంతా అన్ని పనులు వదలేసి ఈ శిస్తుల పనూళ్ళమీద వద్దారు. ఈ వసూళ్ళు నాధ్యంకావు. మామీద పత్తిడి చేస్తున్నారనితహశీల్దార్లుగోపెడుతున్నారు కనీసం 8 10 ఎకరాలవారిని వదిలేయండి.

ముఖ్యమంత్రి: నేను రేపు మీ ప్రాంతాలకు వస్తున్నాను, అక్కడ చూద్దాం, అసలు ఏ తహశీల్దార్ మీకు చెప్పారో నేను కనుక్కుంటాను.

వాగిరెడ్డి: అదిగో ఆయనంటేతహశీల్దార్ మీద పడికాదు, వాళ్ళేమో మీరుగర మాట్లాడరు, మా దగ్గర మొత్తుకొంటారు.

పీదర్‌పాల్‌చుక్కా (కాం) విజయే అధ్యక్షగుంటూరుజిల్లాలో తహశీల్దార్‌లు చాలా గారాగా తిరుగుతున్నారు. తూములు పంపకాలు, ఇళ్ళ స్థలాలు అన్ని వదలేసి శిస్తుల వసూళ్ళమీద వద్దారు, శిస్తు వసూళ్లు సహకట్టంగా వున్నదని గోల పెడుతున్నారు,

రాయలసీమ రైతాంగంపై రు. 50 లక్షల అక్రమ పెనాల్టీల రద్దుకు విజ్ఞప్తి

—ముఖ్యమంత్రి వద్దకు 300 మంది ప్రతినిధుల రాయబారం

[విశాలాంధ్ర విలేకరి]

హైద్రాబాదు, జులై 15

రాయలసీమ రైతాంగంపై విద్యుచ్ఛక్తి వినియోగానికి సంబంధించి అక్రమంగా విధించిన రు. 50 లక్షల పెనాల్టీల రద్దు విషయంపై విచారణ జరిపిస్తానని ముఖ్యమంత్రి నేడిక్కడ రాయలసీమ రైతాంగ విద్యుత్ శక్తి వాడకందార్ల ప్రతినిధివర్గానికి హామీ యిచ్చారు.

రాయలసీమ రైతాంగం ఎదుర్కొంటున్న అసాధారణ పరిస్థితులను ప్రభుత్వానికి వివరించడానికై దాదాపు 300 మంది ప్రతినిధులు నేడు హైదరాబాదుకు చేరుకొని ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

కరువు గుప్పెటలున్న యీ ప్రాంతంలో లోతయిన బావులవల్ల రైతాంగం అనేక కష్ట నష్టాలను భరించవలసి వస్తున్నది. వ్యవసాయ విద్యుచ్ఛక్తి వాడకానికి విధించే జూలై 16 పై సంగతిను రాయలసీమలో 8 పైసలు విధించాలన్న కోరికను మంత్రివర్గంముందు పెడతానని ముఖ్యమంత్రి నిల్లడించారు.

మిదుకు సంభవించే అన్ని రకాల లోపాలకు, నష్టాలకు డిపార్టుమెంటు బాధ్యత వహించాలన్న సూచనను పరిశీలిస్తానని చెప్పారు.

ప్రతినిధివర్గం తరపున శ్రీయుతులు పి. వి. కృష్ణారావు (యం. యల్. సి.) వేములపల్లి శ్రీకృష్ణ (యం. యల్. ఎ.), వి. కె. ఆదినారాయణరెడ్డి, పదాకేవన్, అనంత వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఎ.).

బాధించేది గుర్తు తెచ్చుకోవాలి.

ముఖ్యమంత్రి: పూర్వజన్మ జ్ఞానకాలతోనే చెబుతున్నాము, పేదవాళ్ళంతా ముందే చెప్తున్నారు పన్నులాళ్ళు, భూస్వాములే తిప్పలుపెట్టేది ఏమైనా అకాయిలు వసూలు చేసే తీరుతాము.

శ్రీకృష్ణ: పేద రైతులమీద దౌర్జన్యాలు జరుగుతుంటే పరిశీలిస్తారా?

ముఖ్యమంత్రి: వందపోతే వంటి లిస్తాము.

వాగిరెడ్డి: తహశీల్దార్లంతా అన్ని పనులు వదలేసి ఈ శిస్తుల పనూళ్ళమీద వద్దారు. ఈ వసూళ్ళు నాధ్యంకావు. మామీద పత్తిడి చేస్తున్నారనితహశీల్దార్లుగోపెడుతున్నారు కనీసం 8 10 ఎకరాలవారిని వదిలేయండి.

ముఖ్యమంత్రి: నేను రేపు మీ ప్రాంతాలకు వస్తున్నాను, అక్కడ చూద్దాం, అసలు ఏ తహశీల్దార్ మీకు చెప్పారో నేను కనుక్కుంటాను.

వాగిరెడ్డి: అదిగో ఆయనంటేతహశీల్దార్ మీద పడికాదు, వాళ్ళేమో మీరుగర మాట్లాడరు, మా దగ్గర మొత్తుకొంటారు.

పీదర్‌పాల్‌చుక్కా (కాం) విజయే అధ్యక్షగుంటూరుజిల్లాలో తహశీల్దార్‌లు చాలా గారాగా తిరుగుతున్నారు. తూములు పంపకాలు, ఇళ్ళ స్థలాలు అన్ని వదలేసి శిస్తుల వసూళ్ళమీద వద్దారు, శిస్తు వసూళ్లు సహకట్టంగా వున్నదని గోల పెడుతున్నారు,

అమేథీ కాల్పులపై తాత్కాలిక నివేదిక

లక్నో, జులై 16

గత మార్చి 14న అమేథీ పార్లమెంటరీ నియోజకవర్గంలో జరిగిన కాల్పులపై తాత్కాలిక నివేదిక అందినవని నిన్నటి తిరోగ్రవేశ్ శాసనసభలో విద్యుత్‌శాఖ మంత్రి శ్రీ రవీంద్ర కిశోర్‌షాహి చెప్పారు.

తాత్కాలిక నివేదిక ఆధారంగా అరెస్టులు ఏమీ జరగలేదని ఆయన అన్నారు.

ఎ టీవు నుంచి తే కాల్పులు జరిగాయని చెప్పబడుతున్నదో ఆ జీపు అంతు చిక్కలేదని ఆయన అన్నారు జీపుపై కాల్పులు జరగలేదని ఏ పేపరులో ఏమీ చెప్పలేదన్నారు.

అవినీతిపరులైన అధికార్లను వదలి గుమాస్తాల నిర్బంధ తొలగింపు

—శాసనసభలో శ్రీ రామశర్మ విమర్శ

హైదరాబాద్, జులై 16

పూనా అవినీతిపరులైన పలువురు పెద్ద అధికారులపై వదలి ఆరోపణలు చేసినన్నటికీ, వారిని వదిలి గుమస్తాలను, నార్థవతరగతి ఉద్యోగులను పెద్ద సంఖ్యలో నిర్బంధ పదవీ విరమణ చేయించడం భావ్యం కాదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బి. రామశర్మ నిన్న శాసన సభలో విజ్ఞప్తి చేశారు.

అత్యవసర పరిస్థితి కాలంలో నిర్బంధ పదవీ విరమణ గావించిన వారందరిని తిరిగి ఉద్యోగాలలో నియమించ వలసిందిగా ప్రభుత్వాన్నికోరుతూ, జనతాపార్టీసభ్యులు శ్రీసి. జనార్దనరెడ్డి, శ్రీ కాళయ్యలు నిన్న శాసన సభలో అనధికార తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

అవసరమయితే ప్రస్తుత నిబంధనల మేరకు నిర్దిష్టమయిన ఆరోపణలున్నవారిపై చర్యలు తీసుకుంటూ, తమ వాదనను వినిపించుకోవడానికి సమాన అవకాశాలను కల్పించాలని ఆ తీర్మానంలో వారు పేర్కొన్నారు.

తమ్మట్లో పాల్గొంటూ శ్రీ రామశర్మ "అసమర్థులు అవినీతి పరులు" అన్న పేరుతో గెజిటెడ్ అధికారులను అతి తక్కువగాను, ఎన్. జి. వోలు, నాలుగవ తరగతి నిబ్బందిని పెద్ద సంఖ్యలో పదవీ విరమణ చేయించారన్నారు.

వీరిలో ఎక్కువమంది పేద వర్గాలకు చెందిన అమాయకులయినందున, వారిపట్ల మానవతా దృక్పథంతో వరిశీలించి, ఒక విధమయిన సానుభూతి వైఖరిని అవలంబించాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ఈ "మూకుమ్మడి" తర్యల్లో పలువురు అమాయకులు బలైపోయారని ఒకొక్కరిని విడివిడిగా "వ్యక్తిగతంగా" పరిశీలించి శిక్షార్హులను మాత్రమే దండించవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ జనార్దనరెడ్డి (జనతా) "వియామ కాలాలు-పదవీ విరమణలోను కొన్ని నియమనిబంధనలున్నాయి. వాటిని అతిక్రమించి నిర్దోషులైన పలువురి రిటైరుచేయడం అన్యాయమని "ప్రభుత్వం" చెడ్డ" వాడని పేరు పెట్టి (టిజ్జుసళ్ళ ముందు "మంచి వాడు"గారుజువుచేసుకోవటం అదెలాసాధ్యమవుతుందని ప్రశ్నించారు.

శ్రీ జె. రామోదరరావు (జనతా) మూడు మంది దోషులు తప్పిపోయినా పర్వాలేదు గాని, ఒక్క నిర్దోషిని శిక్షించడాన్ను దృక్పథంతో ప్రభుత్వం వ్యవహరించాలన్నారు.

శ్రీ విజయ శిరూటి (జనతా) అస్థిత అసు పరిశీలించి, ఉద్యోగులచే 25 ఏండ్లు పని చేయించుకొని నిర్దాక్షిణ్యంగాను, నిర్బంధంగాను పదవీ విరమణ చేయించడం. అత్యవసర పరిస్థితికి చిహ్నంగా మిగిలడమే అవుతుందన్నారు.

శ్రీ ఎ. శ్రీరాములు (జనతా) పరిశీలన వరస్తున ఇబ్బందులను అధిగమించడానికి ఎలాంటి రాజకీయ పరమైన శర్యా తీసుకోరాదని, 25-వత్సరాలు అనుభవంగల వారి "సేవలను" వినియోగించుకోవలసిన అవసరమని ఆయన వివరించారు.

శ్రీమతి తుళ్ళూరిబాలం (రిప) శ్రీ విశ్వంకరరావు వెంకటరత్నం (జనతా) శ్రీ సి.వి. కె రావు (ఇండి) శ్రీ పీకటి వరకుమారనాయుడు (జనతా) శ్రీ ఓంకార్ (మార్క్సిస్టు) శ్రీ పయ్యెడ హుస్సేన్ (జనతా) శ్రీ రంగదాస్ [జనతా] శ్రీ కాళయ్య [జనతా] తీర్మానాన్ని బలపరుస్తూ ప్రసంగించారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ టి. పురుషోత్తమరావు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ, ఇదొకాలీయ దురుద్దేశంతో తీసుకురాబడిందని ప్రభుత్వం అత్యుదయ కరమైన ఏ చర్య చేపట్టినా అమలులో ఉద్యోగులు అడ్డుతగులు తుండడంతో జాప్యంచేస్తున్న విషయము గుర్తుంచుకోవాలన్నారు.

ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా విదేశీ సాహిత్యంపై ఆంక్షలు తగవు

లోక్‌సభలో శ్రీ గోవిందన్ నాయర్, శ్రీ వాయిలార్‌రవి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జులై 16

ప్రజాస్వామ్య ప్రయోజనాల దృష్ట్యా విదేశీ సాహిత్యంపై ఆంక్షలు విధించడం మంచిదికాదని కమ్యూనిస్టు సభ్య నాయకులు శ్రీ యం. యన్. గోవిందన్ నాయర్ నిన్న లోక్‌సభలో తెలియజేశారు.

విదేశీ రాయబార కార్యాలయాల ప్రచురణలు అని దిగుమతి చేసుకొని సాహిత్యాన్ని క్రమబద్ధం చేయాలని కోరుతూ జనతాపార్టీ సభ్యులు శ్రీ సమర్ గుహ ప్రతిపాదించిన బిల్లు పై చర్చలో పాల్గొంటూ ఆయన పై విధంగా తెలిపారు.

ఇటీవల కాలంలో ఆంక్షలు ఏ విధంగా నవి చేసారో మీరు చూడాలి. దాన్ని పునరావృతం చేయాలని మీరు భావిస్తున్నారా" అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

రాజకీయ సిద్ధాంతాల ప్రచారానికి ఎలాంటి అవకాశాలు కల్పించకూడదని కాంగ్రెసు సభ్యులు శ్రీ బాయిలార్ రవి నిన్న లోక్‌సభలో డిమాండ్ చేశారు. సిద్ధాంతాల ప్రచారానికి అవకాశాలు కల్పించడాన్ని ఆయన వ్యతిరేకించారు.

విదేశీ రాయబార కార్యాలయాలు సంపాదిస్తున్న సాహిత్యం ఫలితంగా అంతర్జాతీయ రాజకీయాలకు సంబంధించిన అన్ని వైఖరులను, ధోరణులను అర్థం చేసుకొనేందుకు అవకాశం కలుగుతున్నదని అన్నారు.

ఈ సాహిత్యం లేకపోయినట్లయితే: సామ్రాజ్యవాదులు పెత్తనాల పుండగల ఎత్తుగడలు పేరా పాదాలను సంపాదించే సమయం మాత్రమే మన దేశంలో లభ్యమౌతుందని అన్నారు.

బ్రిటన్‌కు చెందిన ప్రచురణాలయం కారల్ మార్క్స్ రచనలను ప్రచురిస్తున్న విషయాన్ని శ్రీ రవి ప్రస్తావిస్తూ శ్రీ గుహ కమ్యూనిస్టు వ్యతిరేకతను తాను అర్థం చేసుకోలేక పోతున్నానని అన్నారు.

విదేశీ ఏజెంట్ల వల్లనే అసలు ప్రమాదం

భారత రాజకీయ నాయకులను ప్రభావితం చేసే విదేశీ ఏజెంట్ల వల్లనే విషమయిన పరిణామం వుందని శ్రీ రవి అన్నారు. అమెరికా ఏజెంటువల్ల ప్రభావితుడయిన శ్రీ అశోక్ మెహతా రూపాయి విలువను లగ్గించాలని ఆయన విమర్శించారు. ఇటీవల అత్యవసర పరిస్థితి కాలంలో ప్రపంచ బ్యాంకు మన దేశ విధానాలను ప్రభావితం చేసింది. కొన్ని నేరాలు అమలు కావడానికి ఇదే కారణమని అన్నాడు.

అమెరికా ఎంబెసీలో రు. 2 వేల కోట్లు

పి. యల్. 480 విధుల కింద అమెరికా రాయబార కార్యాలయం అధీనంలో ఇంకా 2 వేల కోట్ల రూపాయలు వున్నాయి ఈ డబ్బును ఏ విధంగా వినియోగిస్తున్నది తెలియజేయకుండానే వాటిని వినియోగించుకోవచ్చు.

ఈ విషయంపై అక్రమత్తతతో వుండాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

అంతకుముందు శ్రీ గుహ తన బిల్లును ప్రవేశపెడుతూ సోవియట్, అమెరికా, బ్రిటన్‌లు అధికంగా సాహిత్యాన్ని దిగుమతి చేస్తున్నాయని అన్నారు. కొన్ని పత్రికలను నిర్దిష్టమయిన ఏజెన్సీల ద్వారానే తెప్పించడం జరుగుతున్నదని అన్నారు.

భారత దేశంలో సోవియట్ యూనియన్ ప్రచురణలు కేవలం భారత కమ్యూనిస్టుపార్టీ ప్రెస్‌లోనే ముద్రించబడుతున్నాయని అరోపించారు.

ఇండిపెండెంటు సభ్యులు శ్రీ పి. కె. సింగ్‌దేవ్ మాట్లాడుతూ నేతాజి పతక గ్రహీత అయిన శ్రీ సమర్‌గుహ విదేశీ రాజకీయ సాహిత్యంపట్ల ఎందుకింత భయపడుతున్నారో తనకు అర్థం కావడంలేదని అన్నారు. ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ పి. జి మావలంకర్ కూడా బిల్లును వ్యతిరేకించారు.

జనతా సభ్యులు శ్రీ బుంపే కాశీత్యాగి మాట్లాడుతూ విదేశీ సాహిత్యంపై కొన్ని పరిమితులు విధించడం న్యాయమేనేమో లేదని అన్నారు,

మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీమతి అహల్యా రంగ్నేకర్ బిలును వ్యతిరేకిస్తూ ఈ చర్య ప్రజాస్వామ్యం, సోషలిజానికి సహాయపడబోదని అన్నారు.

చరణ్‌సింగ్ తిరస్కృతి

విదేశీ రాయబార కార్యాలయాలు సంపాదించే సాహిత్యాన్ని క్రమబద్ధం చేయటానికి ప్రత్యేక బిల్లు అవసరంలేదని హోంమంత్రి శ్రీ చరణ్ సింగ్ చర్చ సందర్భంగా లోక్సభ చేసుకొని తెలిపారు,

విదేశాంగశాఖ నిబంధనలకు అనుగుణంగా యీ రాయబార కార్యాలయాల సాహిత్య సంపాదన జరుగుతుందని చెప్పారు. ఈ నిబంధనలను ఎవరూ వుల్లంఘించవద్దని మన అనుభవం రుజువు చేస్తున్నదని అన్నారు.

హానికరమైన సాహిత్యాన్ని నిషేధించేందుకు ప్రస్తుత శిక్షల క్రింద ప్రభుత్వానికి అధికారాలున్నాయని అన్నారు.

సభ్యుడు సూచించిన విధంగా చేసినట్లయితే దాదాపుగా తీవ్ర పర్యవసానాలు ఏర్పడతాయని అన్నారు. మనం ఆంక్షలు విధిస్తే, మన ప్రచురణలపై యితర ప్రభుత్వాలు ఆంక్షలు విధించవచ్చునని అన్నారు. అందుచేత బిల్లును ఉపసంహరించాలని శ్రీ గుహను ఆయన కోరారు. మంత్రి విజ్ఞప్తి మేరకు శ్రీ గుహ తన బిల్లును ఉపసంహరించుకున్నారు.

కడప జిల్లాలో పలు కేంద్రాలలో చేనేత కార్మికుల నిరాహారదీక్షలు

కడప, జులై 16

రాష్ట్ర చేనేత కార్మికుల అసోసియేషన్ పిలుపుపై కడప జిల్లాలో రిలే నిరాహార దీక్షలు 15 వ తేదీన ప్రారంభమైనాయి.

కడప కేంద్రంలో రంగాపురానికి చెందిన అరుగురు చేనేత కార్మికులు, ప్రొద్దుటూరు కేంద్రంలో వెంకటేశ్వర్ల కోట్టాలకు చెందిన 12 మంది, జమ్మలమడుగులో పేపరాలకు చెందిన 9 మంది కలెక్టరు కార్యాలయం, తాలూకా ఆఫీసుల ఎదుట నిర్మించిన ప్రత్యేక శిబిరాలలో నిరాహార దీక్ష జరిపారు.

ప్రొద్దుటూరులో 3 వందలమంది చేనేత కార్మికులు ప్రదర్శనగా శిబిరానికి వచ్చారు. లోక్‌సభ మాజీ సభ్యులు శ్రీ వై. ఈశ్వర రెడ్డి రిలే నిరాహారదీక్షలు ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ జె వెంకట్రామిరెడ్డి కూడా ప్రసంగించారు.

తదుపరి శ్రీ ఈశ్వరరెడ్డి, ప్రొద్దుటూరు కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ వి. వీరారెడ్డి, తాలూకా చేనేత కార్మికుల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వల్లా శేషయ్య నాయకత్వాన నిరాహారప్రతుకతో కూడిన ప్రతినిధివర్గం తహశీల్దారుచుకలను కొని విజ్ఞాపన పత్రం సమర్పించారు. వారి కోర్కెలను తన్నజాలకారుకు పంపుతానని తాహశీల్దారు హామీ ఇచ్చారు

జమ్మలమడుగులో జిల్లా చేనేత నాయకులు శ్రీ చౌడం బాలయ్య, తాలూకాకమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ నూకల కొండయ్య నిరాహారదీక్షలను విజ్ఞాపన పత్రం సమర్పించారు. శ్రీ వై. ఈశ్వరరెడ్డి జమ్మలమడుగు, కడప కేంద్రాలను సందర్శించారు. కార్యక్రమంలో ముందుగా బొనవ తీసుకున్న నిరాహారప్రతుకలను అభినందిస్తూ. వారి పోరాటానికి సమ్యూనిస్టుపార్టీ, సహకారంలోని ఇతర తరగతుల తోడ్పాటు వుంటుందని హామీ ఇచ్చారు.

ఈ అన్ని కేంద్రాల్లో జులై 25 వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగుతాయి.

గూడూరులో

గూడూరులోని చేనేత కార్మికులు 15 వ తేదీన ఎస్టాండ్‌కు ఎదురుగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ నిరాహారదీక్షలకు శ్రీ ఎ.సి. సుబ్బయ్య ప్రారంభోత్సవం చేశారు.

ఈ నిరాహారదీక్షలో శ్రీయుతులు బి. గోవిందయ్య, సాధు బ్రహ్మయ్య, పట్టాభి రత్నయ్య, సుంకాలి గోపాలయ్య, నర్రేపల్లి వెంకటేశ్వర్లు, రంగయ్య, వదారమణయ్య, గుంటూరు కాలయ్య, ఆర్. కె. విశ్వనాథ్, కొమగూరు సుబ్రహ్మణ్యం తదితరులుపాల్గొన్నారు.

క్రోవూరులో

క్రోవూరులో చేనేత కార్మికులు రెండవ రోజు రిలే నిరాహారదీక్షలు జరుపుకున్నారు. నిరాహారదీక్ష జరుపుకున్న దానికి శ్రీయుతులు శ్రీనివాసులు, కె. చంద్రమోహన్, బి. వీరయ్యలు నాయకత్వం వహిస్తున్నారు.

సూళూరుపేట

సూళూరుపేటలో మన్న ప్రో లు. సూళూరుపేటకు చెందిన 23 మంది చేనేత కార్మికులు రెండవరోజు నేడు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.

శ్రీ యం. రఘురామయ్య నిరాహారదీక్ష ఆరు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు పార్థసారథి, కె. శ్రీనివాసులు, బి. సుబ్రహ్మణ్యం, బి. రామయ్యలు నాయకత్వం వహిస్తున్నారు.

కడపలో

కడపలో కన్వీనింగ్ కమిటీఆధ్వర్యాన ఈ నేల 15 న రంగాపురానికి చెందిన అర్జుడు, 16 వ తేదీన అన్నవరెల్లకు చెందిన అర్జుడు చేనేత కార్మికులు కడప కలెక్టరు ఆఫీసు యెదుట రిలే నిరాహార దీక్షలు జరిపారు.

ఎమర్జెన్సీలో డిటెన్యూల పట్ల రాష్ట్రప్రభుత్వ ఉదార వైఖరి

—శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జులై 16

ఇతర రాష్ట్రాలతో ప్రభుత్వాలతన్న మన రాష్ట్ర ప్రభుత్వం డిటెన్యూలపట్ల "ఉదార వైఖరి"తో ప్రవర్తించిందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న శాసన సభలో చెప్పారు.

మీసా డిటెన్యూల పట్ల వ్యవహరించిన తీరుపై అరగంటపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ "అడిగినవారందరికి ఎలాంటి విపరీతులు లేకుండానే పెరోల్ మంజూరు చేశామని" ఆయన చెప్పారు.

అత్యవసర పరిస్థితిలో రాష్ట్రంలో నిలుగా డిటెన్యూలపై అత్యాచారాలు జరిగినట్లయితే కేంద్ర ప్రభుత్వం నియమించిన దర్యాప్తు కమిటీముందు ఫిర్యాదు చేసుకోవచ్చునని శ్రీ వెంగళరావు తెలిపారు.

మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ ఓంకార్ అంత

మార్కెట్ దరలు

విజయవాడ, జూలై 16

విజయవాడ అసిస్టంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 15—7—77 నాటి టోకు దరలు (క్వింటాల్‌కు వంటి రూపాయలు, పన్నులు మినహా)

ధాన్యం

	మసూరి	అక్కుపట్టు
విజయవాడ	110.00	88.00

బియ్యం

విజయవాడ	190.00	160.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	265.00	288 00
రాజమండ్రి	—	—
గుంటూరు	270.00	295.00

	పెసలు	శనగలు
విజయవాడ	224.00	180.00
రాజమండ్రి	—	—
గుంటూరు	225 00	185.0

వేరుశెనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	1000 00
నంద్యాల	400.001	970.00

బెల్లం

	1వ రకం	2వ రకం
అనకాపల్లి	190.00	155.00
కాకినాడ	—	—

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	775.00	650.00

ధనియాలు

విజయవాడ	660.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	640 00	540.00
కడప	622 00	530 00

చింతపండు

	1వ రకం	2వ రకం
విజయవాడ	420.00	320.00

కొబ్బరికాయలు (1000)

	కొత్తవి	పాతవి
విజయవాడ	800.00	900.00
నాదెండ్ల	700.00	775.00

బంగారం—వెండి

	వెండి	బంగారం
విజయవాడ	1195.00	592.00

సెక్సుహాస్పటల్

దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు (సెక్సుస్పెషలిస్టు) N.D.F.N.F.U(CEYLON) R.A.M.P
నవజీవనపేట, మ్యూజియం రోడ్, విజయవాడ-2 (A.P)

పురుషులకు ప్రత్యేక చికిత్స కలదు.

మీ అదృష్టము మీకు తెలుసా ?

మహేంద్రవారి "కల్పతరు" గ్రూపులో సభ్యులుగాచేరి చిన్న మొత్తములుగా పొదుపుచెల్లించి వరుసగా "భాగ్యలక్ష్మి" కల్పతరు (గ్రూపు నెం 2) లో 50 మరియు "సంక్షేమ" కల్పతరు (గ్రూపు నెం.3) లో 60 మాసములు బహుమతులుపొందుచూ రు. 10/- రు.5/- లుబోనసు. ప్రైజులువచ్చినన్నటికిఅనలుమరియుబోనస్‌చెల్లించుట.

"ది ఆంధ్రా బ్యాంకు" బజారు బ్రాంచి విజయవాడ-1 వారిచే మీ పేరనే గ్యారంటీ బాండు యిచ్చు ఏకైక సంస్థ. సభ్యులుగా చేరండి, మీ కుటుంబ సుఖసంతోషాలకుగాను "బహుమతులు" పొందండి.

ప్రతినిధులుగాచేరి, మీ ఆదాయాన్ని వృద్ధిచేసుకోండి.

మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్

స్థాపితం : 1972 (రిజిస్టర్డు),

PHONES: OFFICE 62065, RES 76959.

బ్రాహ్మణవీధి-విజయవాడ-1.

రేడియో

సోమవారం . జూలై 18

శక 1899 ... ఆషాఢ 27

హైదరాబాద్—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం: 6.55 కాంతి కిరణాలు. 7.15 సంగీతమధురం: 7 45 చిత్రసీమ: 8.30 కథంతలా చెల్లెవ్వగానం 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.30 ప్రాథమిక పాఠశాలలకు 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 కర్ణాటక సంగీతం: 12.40 చిత్రసీమ: 1.00 హిందీ పాటలు: 1.30 ఎన్. రాజా షణ్ముఖం గానం: 2.10 ఉన్నత పాఠశాలకు: 2.30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 కార్మికుల కార్యక్రమం: 8 00 మీరు కోరిన పాటలు: 8 45 లలితసంగీతం, 9.30 దోమాడ చిట్టి అయ్యాయి నాదస్వరం: 10.30 ప్రసారసమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం: 6.55 కాంతి కిరణాలు: 7.15 నాటక రూపకం) కాళ్లాన్ 7.45 చిత్రతరంగిణి: 8.30 ఎన్. రమాదేవి, ఎ. ఇందిర గానం: 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.30 ప్రాథమిక పాఠశాలలకు: 11.45 ఉన్నత పాఠశాలలకు 12 05 కర్ణాటక సంగీతం: 12 40 చిత్రతరంగిణి: 1.10 చిత్రతరంగిణి: 2 10 ఉన్నత పాఠశాలకు 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 కార్మికుల కార్యక్రమం: 8.00 యువవాణి: 9.30 దోమాడ చిట్టి అయ్యాయి నాదస్వరం: 10 30 ప్రసార సమాప్తి.

ఎయిర్ ఇండియా ఎం. డి. గా శ్రీ అప్పుస్వామి

న్యూఢిల్లీ, జూలై 16

ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌గా డిప్యూటి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. జి. అప్పుస్వామి నియమింపబడ్డారు. ఇది ఈనెల 20 నుండి అమలులోకి వస్తుందని నిన్న యిక్కడ ప్రకటించారు.

మంత్రుల ప్రకటనలు ప్రభుత్వ విధానాలు కావా?

న్యూఢిల్లీ, జూలై 16

క్యాబినెట్ మంత్రి చేసిన ప్రకటనకు ప్రభుత్వం కట్టుబడి వుంటుందా అనే ప్రశ్న నిన్న లోక్‌సభలో తలెత్తింది.

మంత్రి తనమంత్రిత్వశాఖకు సంబంధించి మాత్రమే చేసే ప్రకటనకు ప్రభుత్వం కట్టుబడి వుంటుందని ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోక్‌సభలో చెప్పారు.

ఇతర విషయాలలో మంత్రులు చెప్పే దానికి ప్రభుత్వం కట్టుబడి వుంటుందని, కేవలం ప్రధానమంత్రి చేసే ప్రకటనలకే ప్రభుత్వం కట్టుబడి వుంటుందని శ్రీ మొరార్జి దేశాయ్ అన్నారు.

కర్నాటక - మహారాష్ట్ర సరిహద్దు వివాదంపై బెల్గాంలో రైల్వే మంత్రి శ్రీ మధుదండావతే చేసిన ప్రకటన ప్రభుత్వ అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తుందా అని ఒక కాంగ్రెసు సభ్యుడు ప్రశ్నించడంతో ఈ సమస్య తలెత్తింది.

రైల్వే శాఖకు సంబంధించినవ్యాఖ్యలేమైనా రైల్వేమంత్రి చేస్తే ఆ వ్యాఖ్యలకు ప్రభుత్వం కట్టుబడి వుండదని ప్రధానమంత్రి అన్నారు.

మంత్రివర్గ సంయుక్త బాధ్యతపూర్వక రంగంలో ప్రధాన మంత్రి మాత్రమే విధాన ప్రకటనలు చేయాలని, యితర మంత్రులు చేయకూడదనే దానితో కాను ఏకీభవించడంలేదని జనతా సభ్యులు శ్రీ శ్యామనందన్ మిశ్రా అన్నారు.

"ప్రభుత్వం నిర్ణయం చేయకుండా ప్రధానమంత్రి కూడా ఎటువంటి ప్రకటన చేయరు. ఈ హామీని సభ్యులు కిస్తున్నానని శ్రీ మొరార్జీ అన్నారు.

ట్రిబ్యూన పత్రికల యజమాని మృతి

గౌహతి జూలై 15

గౌహతి యునైటెడ్ కాన్స్టిటేషన్ ప్రభుత్వ మేయరు, అస్సాం ట్రిబ్యూన్ గ్రూపు వార్తాపత్రికల యజమాని శ్రీ రాధా గోవిందబరువా నేడు మరణించారు. ఆయన వయస్సు 77 సంవత్సరాలు.

ప్లాస్టిక్ బ్లో మౌల్డింగ్ మెషిన్

ఇండోర్, జూలై 16

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఒక యువ వృత్తి కళాకారుడు ప్రప్రథమంగా ప్లాస్టిక్ బ్లో మౌల్డింగ్ మెషీన్‌ను తయారు చేశాడు.

ఇండోర్ చిన్న పరిశ్రమల సేవా సంస్థ సహాయంతో శ్రీ ఆర్. కె. రంజనే దీనిని తయారు చేశాడు. ఇది ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకునే యంత్రంకన్నా 25 శాతం చౌకగా అరిస్తుందని సేవా సంస్థ డైరెక్టర్ శ్రీ టి. వి. దుకేలా చెప్పారు.

న్యాయ పంచాయితీల వ్యయంపై మంత్రి వివరణ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూలై 15

రాష్ట్రంలో న్యాయ పంచాయితీల స్థానంకు గత ఏడాదిలో భావించిన రు. 7 కోట్ల కన్నా చాలా తక్కువగానే ఖర్చు కాగలదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నేడు శాసన సభలో వెల్లడించారు.

ఇందుకు సంబంధించి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బి. రామకోటయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇతర రాష్ట్రాలలో న్యాయ పంచాయితీలు సంతృప్తికరంగా పనిచేస్తున్నట్లు ఉత్తర ప్రదేశ్‌లో పరిశీలించి వచ్చిన మన అధికారులు తెలియచేసినట్లు మంత్రి చెప్పారు.

బీహార్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, త్రిపుర, ఉత్తరప్రదేశ్‌లలో న్యాయ పంచాయితీలు పనిచేస్తున్నట్లు తెలిపారు.

కరుణాకరన్ పిటిషన్ త్రోసివేత

కొచ్చిన్, జూలై 15

రాజన్ కేసులో అబద్ధపు సాక్ష్యం ఇచ్చినట్లు ఆరోపణకు గురైనందున తనను ప్రాసిక్యూట్ చేయవలసిందిగా డివిజన్ బెంచి ఇచ్చిన ఉత్తర్వులకై సుప్రీంకోర్టు అప్పీలుకు అనుమతించవలసిందిగా కేరళ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్ పెట్టుకున్న దరఖాస్తును కేరళ హైకోర్టు నేడు త్రోసి పుచ్చింది.

పి. సుబ్రహ్మణ్యంపోట్టి, వి. ఖలీద్‌లతో కూడిన డివిజన్ బెంచి పిటిషన్‌ను త్రోసి పుచ్చుతూ, సుప్రీంకోర్టుకు అప్పీలుచేయడం జరుగుచేయడానికి ఇది తగిన కేసు కాదన్నారు ఎందుకంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 134 (1) (సి)లో చేర్చబడినట్లు హైకోర్టు ఇచ్చింది ఆదేశమేకాని తుది తీర్పు కాదని పేర్కొన్నారు.

ఆగస్టు పంచదార కోటా విడుదల

న్యూఢిల్లీ, జూలై 16

1977 ఆగస్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం 3 25 లక్షల టన్నుల పంచదార విడుదలకు నిర్ణయం చేసింది.

ఇందులో 2 05 లక్షల టన్నులు లెవీ పంచదార, 1 20 లక్షల టన్నులు స్వేచ్ఛా మార్కెట్‌లో విక్రయించే పంచదార వుంటుంది.







చక్రవర్తి అయ్యంగారు సమర్పించు దేవీ పిక్చర్స్ వారి

దేవుడిచ్చిన భార్య

నిర్మాత: మూళ్లపూడి ధనంజయ దర్శకత్వం: A.C. త్రిలోకచందర్

శ్రీ ఫిలింస్

అభినందనలు!

మేము కొన్ని మార్పులతో తిరిగి విడుదల చేసిన

దేవదాసు సినిమాస్కోప్ వర్ణచిత్రాన్ని

వింతోత్సాహంతో ఆదరించిన ప్రేక్షకలోకానికి ఇవే మా ధన్యవాదాలు!!

మా కృష్ణ విజయనిర్మల



సత్యచిత్ర

రాజేశ్వరులు

సినిమాస్కోప్ ఈస్ట్‌మన్‌కలర్

విడుదల: లక్ష్మీ ఫిలింస్

దర్శకత్వం కె. రాఘవేంద్రరావు B.A., నిర్మాతలు సత్యనారాయణ, సూర్యనారాయణ

సోల్ డిస్ట్రిబ్యూటర్స్: లక్ష్మీ కంబైన్స్ సీడెడ్: జయలక్ష్మి ప్రొడ్యూసర్: సంతోష్ పిక్చర్స్ ఒరిస్సా: జయలక్ష్మి ఫిలింస్

జూలై 22 విడుదల!

ఉదయం ఆటతో ప్రారంభం!

వియస్.ఆర్.స్వామి సమర్పించు

ఇందిరా మూవీస్

ఎదురీత

ఈస్ట్‌మన్‌కలర్

దర్శకత్వం: వి. మధుసూదనరావు

నిర్మాత: శాఖమూరి రామచంద్రరావు

కథ, మాటలు: సత్యానంద్ సంగీతం: సత్యం పాటలు: వియస్.ఆర్.స్వామి M.A. కళ: బాబు కూర్పు: కోటగిరి గోపాలరావు

శ్రీకాంత్ లలిత

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520001 R ... 3118/77.